జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి | గురువారం 25 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 332 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం. మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, విశేషం : నిర్జల ఏకాదశి, సూర్య చంద్రుల సమయాలు : సూర్యోదయం : 5:28 సూర్యాస్తమయం : 6:32 - చంద్రోదయం : 2:48 చంద్రాస్తమయం : 2:25 , పంచాంగం : తిథి : శుద్ధ ఏకాదశి రా. 9:04 వరకు, తర్వాత ద్వాదశి, నక్షత్రం : స్వాతి రా. 6:08 వరకు, తర్వాత విశాఖ, యోగం : శివం మ. 1:13 వరకు, తర్వాత సిద్ధం, కరణం : వణిజ ఉ. 8:34 వరకు, తర్వాత భద్ర రా. 9:04 వరకు, తర్వాత బవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com

## పేదల స్థలాల్లో మార్కెట్ యార్డు

# అవసరమా..?



హిమాయత్ నగర్ సర్వే నంబర్ సర్వే నంబర్ 151 ప్రభుత్వ భూమిపై

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టి సారించాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం హిమాయత్ నగర్ సర్వే నంబర్ 151 లోని 60 గజాల ఇళ్ల స్థలాల బాధితులు నగరంలోని ఇందిరాపార్క్ వద్ద ధర్న

తమకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరిక

## సస్టైనబిలిటీ ర్యాంకింగ్స్‌లో అమృతకు ప్రపంచ 37వ స్థానం




హైదరాబాద్, జూన్ 24 (ప్రజా జ్యోతి) : అమృత విశ్వ విద్యాలయం టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్(ది) సస్టైనబిలిటీ ఇంపాక్ట్ రేటింగ్స్–2026లో ప్రపంచ వ్యాప్తంగా 37వ ర్యాంకు సాధించిందని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, డీన్ ప్రొ.డా.మనీషా వి.రమేష్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఛాన్సలర్ మాతా అమృతానందమయి దేవి తోకలసి ఆమె మాట్లాడుతూ పరిశ్రమ, ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాలు(ఎస్.డీ.జీ–9) విభాగంలో భారతదేశంలో నంబర్–1 స్థానాన్ని దక్కించుకుందని తెలిపారు. నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, పేదరిక నిర్మూలన, స్వచ్ఛమైన నీరు, పారిశుధ్యం, సరసమైన, స్వచ్ఛమైన ఇంధనం విభాగాల్లో ప్రపంచ టాప్–25లో నిలిచిందని చెప్పారు. ఇండోనేషియాలోని జకార్తాలో జరిగిన గ్లోబల్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ కాంగ్రెస్–26లో ఈ ఫలితాలను ప్రకటించారని తెలిపారు.

## మచ్చబొల్లారం రోడ్డుపై అధికారుల నిర్లక్ష్యం



**అల్వాల్ జూన్ 24 ప్రజా జ్యోతి**

అల్వాల్ పరిధిలోని మచ్చబొల్లారం మార్కెట్ రోడ్డులో గుంతలు, దెబ్బతిన్న రహదారి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రమై, స్థానికుల రోజువారీ ప్రయాణాలను ప్రమాదకరంగా మారుస్తోంది. రోడ్డంతా గుంతలతో నిండిపోవడంతో వర్షపు నీరు నిలిచి, వాటి లోతు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనదారులు తరచూ జారి పడుతుండగా, పాదచారులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్కెట్ ప్రాంతం కావడంతో ప్రతిరోజూ భారీగా రాకపోకలు సాగుతున్నప్పటికీ, రహదారి మరమ్మతులపై సంబంధిత అధికారులు ఇప్పటివరకు సరైన చర్యలు చేపట్టకపోవడం స్థానికుల్లో ఆగ్రహానికి కారణమవుతోంది. స్థానికుల పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని వారు వాపోతున్నారు. వర్షాల కారణంగా రోడ్డుపై బురద, నీటి నిల్వలు పెరిగి వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని పేర్కొంటున్నారు. అంతేకాకుండా, రాత్రి వేళల్లో గుంతలు స్పష్టంగా కనిపించక ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రత, సౌకర్యాలను కాపాడాల్సిన ప్రభుత్వ యంత్రాంగం ఈ సమస్యను నిర్లక్ష్యం చేయడం పట్ల స్థానికులు ప్రశ్నిస్తున్నారు. "ప్రజలు ఇన్ని ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం స్పందించకపోతే ఇది ఎలాంటి పాలన?" అని వారు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మచ్చబొల్లారం మార్కెట్ రోడ్డుకు తక్షణ మరమ్మతులు చేపట్టి ప్రజల సమస్యలను పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం అవగాహన ర్యాలీ

## -విద్యార్థులతో ర్యాలీ నిర్వహించిన పోలీసులు : ఎస్ఐ విఠల్






**బషీరాబాద్ జూన్ 24 ప్రజా జ్యోతి** మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం అవగాహన కార్యక్రమం వికారాబాద్ ఐపీఎస్ స్నేహ మెహ్రా, తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదవ్, తాండూర్ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆదేశాల మేరకు, బషీరాబాద్ ఎస్ఐవిఠల్ ఆధ్వర్యంలో బుధవారం బషీరాబాద్ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిహెచ్ఎస్ బాయ్స్ స్థానిక పాఠశాల మరియు కళాశాల విద్యార్థులతో కలిసి పోలీసులు ర్యాలీ చేపట్టి మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విఠల్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగము యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని విద్యార్థులు అలాంటి వ్యాసనాలకు, డ్రగ్స్ కు, మద్యానికి సైబర్ నేరగాళ్లకు, దూరంగా ఉండాలని, బాల్య వివాహాలుచేయొదు అని సూచించారు. తల్లిదండ్రులుతమ పిల్లల ప్రవర్తన పై నిరంతరం పర్యవేక్షణ ఉంచి అనుమానస్పద విషయాలు



గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ర్యాలీ విద్యార్థులు మాదకద్రవ్యాలు వ్యతిరేక నినాదాలు



చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రాఘవులు అశోక్, ఉపాధ్యాయులు రవికుమార్, నాగరాజు, కాలేజ్ ఇబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి,వ్యాపార రంగాలపై యువత ఆసక్తి పెంచుకుని

# విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగాలి





ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి
మహాలక్ష్మి టైర్స్ హబ్ ప్రారంభోత్సవం
ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్

**కొత్తూర్ జూన్ 24 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ చౌరస్తాలో నూతనంగా భరత్ రెడ్డి ఏర్పాటు చేసిన మహాలక్ష్మి టైర్స్ హబ్ స్టోర్ ప్రారంబొత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంస్థను ప్రారంభించి యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.స్వయం ఉపాధి,వ్యాపార రంగాలపై యువత ఆసక్తి పెంచుకుని విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగాలని వ్యాపార రంగంలో యువ పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.సంస్థ అభివృద్ధి చెందుతూ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ డోలి రవీందర్,మాజీ సర్పంచ్ ఏనుగు జనార్దన్ రెడ్డి,మల్లాపూర్ సర్పంచ్ నర్సిమ రెడ్డి,మల్లాపూర్ తండా సర్పంచ్ మీనాక్షి దశరథ్,మాజీ ఎంపీటీసీలు రాజేందర్ గౌడ్,మాజీ సర్పంచ్ రావినాయక్ గ్రామ కమిటీ అధ్యక్షులు నాగరాజు, మరియు శివకుమార్ గౌడ్,శివా చారి పలువురు వార్డ్ మెంబెర్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుడిసె వాసులను జనగణనలో చేర్చి ఓటరుగా నమోదు చేయాలి.

## జిహెచ్ఎంసి కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన చాడ వెంకట్ రెడ్డి.

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 24(ప్రజాజ్యోతి)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ నాగోల్ సర్కిల్ 11,కుంట్లూరు రెవిన్యూ పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ త్రీ సర్వే నంబర్ 215 నుండి 224 వరకు గల వంద ఎకరాల భూధాన్ భూమిలో భూ పోరాటంలో పాల్గొంటూ 2022 నుండి నేటి వరకు నాలుగేండ్లుగా నివసిస్తున్న సుమారు 7 వేల కుటుంబాల వివరాలను భారత ప్రభుత్వం చేపట్టిన జనగణలో చేర్చాలని సిపిఐ జాతీయ నాయకులు,మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేస్తూ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలతో కలసి జిహెచ్ఎంసి కమిషనర్ కు ఆయన కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భూదాన భూముల్లో నివాసం ఉంటున్న గుడిసె వాసులంత ఎస్సి,ఎస్టీ,బిసి,మైనార్టీ వర్గాల ప్రజలేనని వారికీ ఉండటానికి కనీసం గూడు లేని నీరుపేదలని వారికీ కనీస మౌలిక వసతులు లేకున్నా గుడిసెల్లో నివాసం ఉంటూ తమ పిల్లల్ని చదివిస్తున్నారు అన్నారు.భారత రాజ్యాంగం ప్రకారం దేశ పౌరులందరికి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వాలు కల్పించకపోగా కనీసం మనుషులుగా కూడా గుర్తించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభం అయినా జనగణలో



గుడిసెవాసులని చేర్చుకోకుండా ప్రభుత్వం వారికీ అన్యాయం చేసే కుట్ర జరుగుతుందని మండిపడ్డారు.సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లకి వెంటనే ఆదేశాలు జారీ చేసి ఆ పేద ప్రజలందరిని జనాభా లెక్కల్లో చేర్చాలని అన్నారు.సుమారు ముప్పై వేల మంది నివాసం ఉండే గుడిసెల్లో సర్వే చేయకపోతే అది పారదర్శకత లేని సర్వే అవుతుందని విమర్శించారు. ఐదు ఏళ్ళుగా గుడిసెల్లో నివసిస్తున్న జనగణలో మమ్మల్ని లెక్కించకుంటే భూమిపై తాము నివసిస్తున్నామన్న గుర్తింపు పోయి తమ ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందని గుడిసె వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేద ప్రజల వివరాలను జనగణలో చేర్చి భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కూడా నమోదు చేయాలనీ వారికీ కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం

**శేరిలింగంపల్లి, జూన్ 24 (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్వ నాలెడ్జ్ సిటీ సాఫ్ట్‌వేర్ భవనంలో మాదక ద్రవ్యాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మరియు అధికారులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్,మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి



వివరించి, యువత మరియు ఉద్యోగులు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరుచుకొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సే నో టు డ్రగ్స్ --చూసే లైఫ్ ఏ డ్రగ్స్ ఫ్రీ ఫ్యూచర్ మత్తు వద్దు... మంచి భవిష్యత్తు ముద్దు!" అనే సందేశాలను విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ ఏసీపీ శ్రీ సి.హెచ్. శ్రీధర్, రాయదుర్గం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో సి.హెచ్. వెంకన్న, డీఐ భూపతి మరియు పోలీసు సిబ్బంది, ఐటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న

తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి
సర్పంచ్ వెంకటేష్ మహారాజ్



**బషీరాబాద్ జూన్ 24 ప్రజా జ్యోతి** దౌల్తాబాద్ మండల కేంద్రంలోని లక్ష్మీ చెన్నకేశవ ఫంక్షన్ హాల్ లో జరిగిన తన వ్యక్తిగత సహాయకులు(పిఏ) విద్యాసాగర్- శ్వేత వివాహ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులకు శు భాకాంక్షలు తెలిపిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి బషీరాబాద్ సర్పంచ్ ఎస్ వెంకటేష్ మహారాజ్ ఎమ్మెల్యే ( పిఏ) సాగర్ వివాహ వేడుకలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పవన్ టాకూర్, మునీర్, సాయిలు గౌడ్ దన్ సింగ్, కాళీద్ తదితరులు పాల్గొన్నారు.



## అధికారుల అండతో అక్రమ కలప రవాణా

జోరుగా కొనసాగిస్తున్న అక్రమ కలప దందా
రెండు నెలల కింద తీసుకున్న పర్మిషన్ తో అధికారులను మోసం చేస్తూ కొనసాగిస్తున్న కలప దందా
కలప దందాకు అడ్డొస్తే నేనేంటో చూపిస్తా అంటున్న దళారులు



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 24 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో తమ ఇష్టానుసారంగా అక్రమ అక్రమ కలప రవాణా అధికారుల అండతో జోరుగా జరగడం విడ్డూరంగా ఉంది అని వివిధ గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ప్రకృతిని ప్రేమించాలి చెట్లను పెంచాలి అని చెబుతున్న ప్రభుత్వాలు,అధికారులే అక్రమ కలప వ్యాపారులకు అండగా ఉంటున్నారు.అధికారుల చేతి కింద చేసే వ్యక్తులకు చేతివాటం ముట్టడంతో అవును వాళ్ళిష్టం కోసుకుంటారు అమ్ముకుంటారు అడిగే వారు మీరు ఎవరు ఎందుకు అడుగుతున్నారని ప్రజలను ఫారెస్ట్ అధికారుల చేతి కింద చేసే వ్యక్తులు స్వయంగా బెదిరిస్తున్నారు. ఇప్పటికైనా పై అధికారులు తహసిల్దార్,ఫారెస్ట్ ఆఫీసర్లు స్పందించి చెట్లను రక్షించి ప్రకృతి పర్యావరణానికి తోడ్పడాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
కిస్మత్పూర్ లోని శ్రీ గణేశ రేణుక ఎల్లమ్మ ఆలయం ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, జూన్ 24 (ప్రజా జ్యోతి)** ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీర్ కిస్మత్పూర్ డిఫెన్స్ కాలనీలోని శ్రీ గణేశ రేణుక ఎల్లమ్మ ఆలయం ప్రథమ వార్షికోత్సవంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ వేడుక ఎల్లమ్మ తల్లి దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండే విధంగా అమ్మవారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండే విధంగా అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. దేవాలయ ప్రతాప్ వార్షికోత్సవం నిర్వహించిన దేవాలయ కమిటీ నిర్వాహకులను, కాలనీవాసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, సురేష్ గౌడ్, పాపయ్య యాదవ్, సాగర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





# నర్కూడ ఇందిరమ్మ కాలనీకి శాశ్వత రహదారి ఏర్పాటు

## సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ కృషితో రోడ్డు నిర్మాణం



**రాజేంద్రనగర్, జూన్ 24 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం అమ్మపల్లి రెవెన్యూ లోని సర్వేనెంబర్ 19లో గల కబీర్ ఫామ్ హౌస్ నుంచి నర్కూడ ఇందిరమ్మ కాలనీ ప్రజలు శంషాబాద్ వైపు రాకపోకలు సాగించడానికి బుధవారం శాశ్వత రహదారి ఏర్పాటు చేశారు. నర్కూడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ప్రత్యేక కృషితో శాశ్వత రహదారి ఏర్పాటు అయింది. దీంతో కాలనీవాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. 2007లో ఏర్పాటైన ఇంద్రమ్మ కాలనీకి శంషాబాద్, ఊట్ పల్లి పద్మావతి ఫంక్షన్ వైపు వెళ్లేందుకు దారి లేదు. కాలనీకి ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 19 భూమి కబీర్ అనే వ్యక్తి ఆధీనంలో ఉన్నది. వాళ్లు కాలనీ ప్రజలకు దారి ఇవ్వకపోవడంతో కాలనీ అభివృద్ధి జరగలేదు. కాలనీ ప్రజలు రోడ్డు సమస్యను పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన కాలనీ ప్రజల తరపున శంషాబాద్ తహసిల్దార్ కు విన్నవించి రోడ్డు విడిపించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన తహసిల్దార్ కభీర్ ఆధీనంలో ఉన్న సర్ ప్లస్ సీలింగ్ భూమిలో రెండు రోజుల క్రితం తన సిబ్బందితో తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేయించారు. అయితే విషయం తెలుసుకున్న భూ యజమాని జమీల్ మళ్లీ రోడ్డు మూసే ప్రయత్నం చేస్తే కాలనీవాసులు అడ్డుకున్నారు. ఈ విషయం సర్పంచ్ దృష్టికి తీసుకెళ్తే ఆయన వచ్చి వారితో మాట్లాడితే అంగీకరించి దారి విడిచారు. దీంతో సర్పంచ్ వారినీ సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. కాలనీ ప్రజలు సర్పంచ్ ప్రత్యేక కృషి వల్లనే రోడ్డు ఏర్పాటు అయిందని సంతోషం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాలనీ ప్రజలు శంషాబాద్ రాకపోకలు సాగించడానికి రహదారి ఏర్పాటుతో ఇబ్బందులు తొలగాయన్నారు. కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్,దేవేందర్, జగన్, శ్రీనివాస్ యాదవ్, గుండాల విష్ణు, మహేష్ కుమార్, శ్రీనివాస్, ఖాదర్ , జమృద్దిన్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం కృషితో ఎదగాలి

**మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్**

**తిమ్మాపూర్ ఎక్స్ రోడ్ లో మహాలక్ష్మి టైర్ హబ్ ప్రారంభోత్సవం**



**కొత్తూర్ జూన్ 24 (ప్రజా జ్యోతి)** జీవితమంటేనే ఎన్నో ఆటుపోట్లు. అన్నిటినీ తట్టుకొని ముందుకు వెళితేనే జీవనం సాగించగలుగుతామని మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు. బుధవారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ ఎక్స్ రోడ్ లో ప్రోపరేటర్ భరత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాలక్ష్మి టైర్ హబ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,తాజా మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కస్టమర్లకు మంచి సర్వీస్ అందిస్తే వ్యాపారంలో రాణించవచ్చని ఆయన సూచించారు.

# కొత్తూరు మున్సిపాలిటీలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**కొత్తూరు మండల్ విద్యుత్ శాఖ ఏఈ రమేష్ గౌడ్**



**కొత్తూర్ జూన్ 24 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీలోని గురువారం విద్యుత్ సరఫరా నిలిచిపోనున్నట్లు విద్యుత్ ఏఈ రమేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీలోని అన్ని కాలనీలలో విద్యుత్ సరఫరాకు ఉదయం10:00 గంటల నుండి సాయంత్రం 3.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ రమేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా 11 కెవి లీడర్ విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయబడుతుందని ఏఈ రమేష్ అన్నారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ రమేష్ గౌడ్ కోరారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్న సిఐ రవికుమార్.!




**ఇబ్రహీంపట్నం జూన్ 24 ప్రజాజ్యోతి:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆదిభట్ల సీఐ రవికుమార్ ఒక ప్రకటనతో తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో యువతకు సీఐ రవికుమార్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ వాటిపై అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి డ్రగ్స్ వంటి వాటిని అమ్మిన కొన్న నేరంకిందనే పరిగణించబడుతుందని, ఇలాంటి వాటికి దూరంగా ఉంటూ ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, మత్తు పదార్థాలకు బానిసలు అయితే జీవితం నాశనమవుతుందని సూచించారు. అనవసరమైన వాటి జోలికి వెళ్లకుండా ఉండాలని, లేనియెడల కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదిభట్ల సీఐ రవికుమార్ హెచ్చరించారు.

# పల్స్ పోలియో విజయవంతం చేయాలి

**కొత్తూరు వైద్యాధికారి డాక్టర్ దీప్తి**

**కొత్తూరు ఎంపీడీవో అరుంధతి అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమావేశం**





**కొత్తూర్ జూన్ 24 (ప్రజా జ్యోతి)** పల్స్ పోలియో శిబిరాల్లో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని కొత్తూరు వైద్యాధికారి డాక్టర్ దీప్తి అన్నారు. బుధవారం కొత్తూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అరుంధతి అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దీప్తి మాట్లాడుతూ..తేదీ 28 ఆదివారం నిర్వహించే శిబిరాల్లో పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో ఐదేళ్ల ల్లోపు పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు, సేవాభావంతో ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. కొత్తూర్ మండలంలో 40 పల్స్ పోలియో బూత్‌లను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం

**పాల్గొన్న బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, జూన్ 24 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఊరి బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో వైభవంగా ఘనంగా నిర్వహించి గ్రామ పెద్దలకు సభ్యులందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అమ్మవారి చల్లని ఆశీస్సులు దీవెనలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. గ్రామస్తులందరూ కలిసి ఐక్యమత్యంగా ఇంత మంచి కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించడం మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు,మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# క్వారీ అనుమతులు రద్దు చేయకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేస్తాం

**- క్వారీ ఏర్పాటుపై రావల్ కోల్ గ్రామస్తుల తిరుగుబాటు**

**- 30 రోజులుగా గ్రామస్తుల రిలే నిరహార దీక్ష**




**మేడ్చల్, జూన్ 24 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ జిల్లా ఎల్లంపేట మున్సిపాలిటీ రావల్కోల్ గ్రామంలో రైతులు నిరాహార దీక్షకు దిగారు. గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 111లో క్రషర్ మిషన్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ రైతులు నిరాహార దీక్ష చేపడుతున్నారు. గ్రామంలో క్రషర్ మిషన్ ఏర్పాటు చేయడం వల్ల పక్కనే ఉన్న రైతుల పంట పొలాలు పూర్తిగా నాశనం అవుతాయని గ్రామానికి అతి దగ్గరగా క్వారీ ఉండడం వల్ల శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యంతో పిల్లలు, ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్రషర్ మిషన్ ను ఏర్పాటు చేయొద్దని పలుమార్లు జిల్లా కలెక్టర్ సహా రాష్ట్ర ప్రభుత్వం మంత్రులను, స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసి వినతి పత్రం అందించినా ఇలాంటి ఉపయోగం లేకపోగా, క్రషర్ మిషన్ పనులు మాత్రం ఆగడం లేదని నిరాహార దీక్ష చేపడుతున్న స్థానికులు వాపోయారు. గతంలో అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ చేసినప్పుడు గ్రామస్తులు క్రషర్ మిషన్ ఏర్పాటుకు అనుగుణంగా గ్రామస్తులు సంతకాలు చేయలేదని, మొదటి నుండే స్థానికులు వ్యతిరేకంగా ఉన్నప్పటికీ వాళ్ళ పలుకుబడితో అనుమతులు తీసుకుని పనులు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. తమ వ్యవసాయ భూములను లాక్కోవడానికి ప్రయత్నం చేస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి క్రషర్ మిషన్ అనుమతులను రద్దు చేయాలని లేని పక్షంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారం.

# గోద్రెజ్ ఆగ్రోవెట్ హిట్‌వీడ్ మ్యాక్స్‌పై ప్రత్యేక ఆఫర్



**హైదరాబాద్, జూన్ 24 (ప్రజా జ్యోతి) :** పత్తి రైతులు సకాలంలో కలుపు నివారణ చర్యలు చేపట్టేందుకు ప్రోత్సహించేందుకు గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ తమ సెలెక్టివ్ హెర్బిసైడ్ 'హిట్‌వీడ్ మ్యాక్స్'పై క్యాష్‌బ్యాక్ ఆఫర్‌ను ప్రకటించినట్లు గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ క్రాప్ కేర్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్.కె బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద ఉత్పత్తిని కొనుగోలు చేసిన రైతులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం లేదా మిస్డ్ కాల్ ద్వారా ప్రోమో కోడ్ పొందడం ద్వారా హామీతో కూడిన క్యాష్‌బ్యాక్ రివార్డులను నేరుగా తమ బ్యాంకు ఖాతాల్లో పొందవచ్చని తెలిపారు. హిట్‌వీడ్ మ్యాక్స్ పత్తి పంటలో మొలకెత్తిన తర్వాత ఉపయోగించే హెర్బిసైడ్ అని, ఇది గడ్డి, వెడల్పాటి ఆకుల కలుపు మొక్కలను సమర్థవంతంగా నియంత్రిస్తుందని తెలిపారు. కలుపు మొక్కలు 2, 3 ఆకుల దశలో ఉన్నప్పుడు ప్రతి పంపుకు 70 మిల్లీలీటర్ల చొప్పున పిచికారీ చేయాలని సూచించారు.

# శ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయ 5వ వార్షికోత్సవ వేడుకల్లో ముద్దం నర్సింహ యాదవ్



బోయిన్ పల్లి, జూన్ 24 (ప్రజా జ్యోతి): హస్మత్‌పేట్ డివిజన్‌లోని మందుల బస్తీ చౌరస్తాలో వెలసిన శ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయం 5వ వార్షికోత్సవ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ శ్రీ ముద్దం నర్సింహ యాదవ్ గారు ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధితో పాటు ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సుభిక్షం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, భక్తులతో కలిసి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమల, శ్రీధర్, శ్రీను, బాలయ్య, రవి, అంజయ్య, కార్తీక్, జగనాథం, రాజశేఖర్, మోహన్, గణేష్, బుర్రి యాదగిరి, చందు యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# శ్రీ సువర్చల ఆంజనేయస్వామి కళ్యాణం..

**సువర్చలా ఆంజనేయ స్వామికీ కళ్యాణం కు పట్టు వస్త్రాలను తీసుకు వస్తున్న కేశవరెడ్డి నరేందర్ దంపతులు**



**బోయిన్ పల్లి, జూన్ 24.(ప్రజా జ్యోతి):** తాడు బందు వీరాంజనేయస్వామి ఆలయం లో బుధవారం ఆలయ ఈవో నరేందర్ ఆధ్వర్యంలో శ్రీ సువర్చల ఆంజనేయ స్వామి వారి కళ్యాణం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఆలయ అర్చకులు సత్యనారాయణ స్వామి,శంకర్ రావు స్వామి లు, ఎంతో వైభవంగా స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ఈ నేపథ్యం లో ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించారు , ఆలయ ఈవో నరేందర్ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు ,సదా కేశవ రెడ్డి దంపతులు ఏ జ్యోతి ఉభయ దాతలుగా వ్యవహరించారు. అంతకుముందు ఆలయంలో ఉన్న హనుమాన్ దీక్షాపరులు సామూహికంగా అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం రామనామ స్మరణతో మార్మోగింది. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు , ఆలయ సిబంది , హనుమాన్ దీక్షపరులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మవారి కృప కటాక్షాలతో అందరు సంతోషంగా ఉండాలి

**--రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**గొల్లపల్లి ఘనంగా కట్టమైసమ్మ తల్లి దేవత విగ్రహ ప్రతిష్టాపన, బొడ్రాయి మహోత్సవము**

**పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, జూన్ 24 (ప్రజా జ్యోతి)** అమ్మవారి కృప కటాక్షాలతో అందరు సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శ్రీశ్రీ కట్టమైసమ్మ తల్లి దేవత విగ్రహం మరియు బొడ్రాయి, నాభిశిలా ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై శ్రీశ్రీశ్రీ శీతలా బోడ్రాయి, నాభిశిలా, ప్రతిష్టి కార్యక్రమాలను తిలకించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వైభవంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశిస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు..

# పేదల స్థలాల్లో మార్కెట్ యార్డు అవసరమా..?

**మొయినాబాద్:జూన్ 24 ( ప్రజా జ్యోతి)** గతంలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి మళ్లీ అదే స్థలంలో మార్కెట్ యార్డులను ఏర్పాటు చేయడం సరికాదని.. వెంటనే హిమాయత్ నగర్ గ్రామస్థులకు ఇళ్లపట్టాలు అందజేసి ఇల్లు నిర్మించుకునేందుకు కృషి చేయాలని.. గుడిమల్కాపూర్ మార్కెట్ ఏర్పాటు విషయంపై పేదలకు అన్యాయం జరగకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిలు దృష్టి సారించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య తెలిపారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం హిమాయత్ నగర్ సర్వే నంబర్ 151 లోని ప్రభుత్వ భూమిలో గతంలో ప్రభుత్వం 60 గజాల ఇళ్ల స్థలాల పట్టాలను ఇవ్వగా ప్రస్తుతం అదే సర్వే నెంబర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుడిమల్కాపూర్ మార్కెట్ యార్డును ఏర్పాటు చేస్తుండడంతో హిమాయత్ నగర్ గ్రామస్థులు శాంతి యువజన సంఘం, అంబేద్కర్ యువజన సంఘం, మౌలాన అబ్దుల్ కలం అజాద్ మైనార్టీ యువజన సంఘం, సేవాలాల్ యువజన సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు. తమకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లో ప్రభుత్వం మార్కెట్ యార్డును ఏర్పాటు చేయడం సరికాదని తమకు ఇల్లు నిర్మించుకునేందుకు అనుమతులు ఇవ్వాలని బాధితులు ధర్నా చేపట్టారు. వీరికి ఆర్ కృష్ణయ్య మద్దతుగా నిలిచి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలో అనేక ప్రభుత్వ భూములు ఉన్నాయని.. ప్రభుత్వ భూములను బడాబాబులు కబ్జా చేశారని వారి నుంచి ప్రభుత్వం భూములను స్వాధీన పరుచుకోవాలన్నారు. పేద ప్రజలకు గతంలో ఇచ్చిన భూములను తీసుకోవడం సరికాదని ఈవిషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి లు దృష్టి పెట్టాలని సూచించారు. పేదల నుంచి భూములను తీసుకొని మార్కెట్ యార్డు ఏర్పాటు చేయడం సరికాదని జిల్లాల్లో అనేక భూములు ఉన్నాయని అందులో మార్కెటు యార్డు ఏర్పాటు చేయాలని సూచించారు. హిమాయత్ నగర్ గ్రామస్థులకు ఇళ్ల పట్టాలను అందజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తు కార్యచరణతో ఉద్యమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. పేద ప్రజలకు అన్యాయం చేయవద్దని తెలిపారు. నిజంగా చెప్పాలంటే మొయినాబాద్ మండలం హిమాయత్ నగర్ గ్రామ ప్రజలు ఎంతో అదృష్టవంతులు అని తెలిపారు. గ్రామంలో జరిగిన అన్యాయాన్ని హైదరాబాదులో తమ గళాన్ని వినిపించడం వారి పట్టుదలకు నిదర్శనమని ఆర్. కృష్ణయ్య తెలిపారు.ఇలా అందరూ ఏకతాటిపై ఉండి అన్యాయాలను ఎదిరించి పోరాడితే భవిష్యత్తులో మరింత పోరాట పటిమ పెరుగుతుందని ప్రజల పక్షాన పోరాటం చేసే అవకాశం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ భాస్కర్ మాట్లాడుతూ నగర శివారు మొయినాబాద్ లో అనేక మంది బడాబాబులు ప్రభుత్వ భూముల పై కబ్జా లో ఉన్నారని రెవెన్యూ అధికారులకు అవి కనపడడం లేదా అని ప్రశ్నించారు. ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ భూములను ప్రజాప్రతినిధులే కబ్జా చేశారని సమాచారం బట్టబయలైందని గుర్తు చేశారు. చేవెళ్ల నియోజకవర్గంలో రెవెన్యూ అధికారులు రూ. కోట్ల డబ్బులు సంపాదించారని ఆరోపించారు. పేదలకు దక్కాల్సిన భూములను బడాబాబులు కబ్జా చేశారని... వీరికి రెవెన్యూ అధికారుల అండదండలు సంపూర్ణంగా ఉన్నాయని ఆరోపించారు. హిమాయత్ నగర్ లోని పలు యువజన సంఘాల అధ్యక్షులు కుమ్మరి విఠల్, కట్టమీది శ్రీను, కరీం, గోపాల్ నాయక్, నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

# అనాజ్ పూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా.

**సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరేలా అధికారులు నాయకులు చొరవ చూపాలి.**

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.**



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 24(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరేలా అధికారులు నాయకులు చొరవ చూపాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.అనాజ్ పూర్ గ్రామంలో బుధవారం సుమారు 50 లక్షల రూపాయల హెచ్ఎండిఏ నిధులతో మంజూరు అయిన సీసీ రోడ్ల నిర్మాణాన శంకుస్థాపన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ అనాజ్ పూర్ గ్రామానికి ఇప్పటికే నియోజకవర్గం లోనే ఎక్కువ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని,త్వరలో ఇల్లు లేకుండా దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామం మధ్యలో ఇబ్బందిగా ఉన్న మురుగు నీరు కాలువ సమస్య గురించి గ్రామ పెద్దలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఎంపీడీఓ ని పిలిపించి వివరణ కోరగా ఇరిగేషన్ అధికారులను పిలిపించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.త్వరలో మరిన్ని పథకాలను నిధులను అనాజ్ పూర్ గ్రామానికి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి,గ్రామ సర్పంచ్ రాచపాక నవనీత మహేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి,గ్రామ పంచాయతీ సభ్యులు కావలి వెంకటేష్, గువ్వల భరత్,ఏర్పుల సంధ్య బాలరాజ్, రాంరెడ్డి,ఇంజమూరి కవిత మహేందర్,చిలుక యాదిరెడ్డి,ఏర్కలి బాలకృష్ణ గౌడ్,ఎల్కపల్లి సింధు మహేష్,రాగని అరవింద్,పంచాయితీ రాజ్ డి ఈ ఇంద్రసేన రెడ్డి,ఎంపీడీఓ స్రవంతి, ఏఈ సూర్యతేజ,గ్రామ కార్యదర్శి సూరిబాబు, అనాజ్ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ స్పెషల్ ఆఫీసర్ గా కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి

**సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి మల్లాపూర్ గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం**




**కొత్తూర్ జూన్ 24 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ గా కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డిని నియమించారు.ఈ సందర్భంగా ఆయన సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి,పాలకవర్గంతో కలిసి గ్రామపంచాయతీ సిబ్బందిని పూలమాల శాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వరూప,వార్డు సభ్యులు వరుణ్ గౌడ్,జయేందర్ రెడ్డి, రాజేష్, గ్రామస్తులు పెంటారెడ్డి,పాపిరెడ్డి, దయానంద రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# అల్వాల్‌లో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే విజ్ఞప్తి



**అల్వాల్ జూన్ 24 ప్రజా జ్యోతి** అల్వాల్ ప్రాంతంలో ప్రతిపాదిత ఫైర్ స్టేషన్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేసి, ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం నానక్‌రామ్‌గూడలోని డైరెక్టర్ జనరల్ ఫైర్ అండ్ డిజాస్టర్ సర్వీసెస్ కార్యాలయంలో డైరెక్టర్ జనరల్ ఫైర్ సేఫ్టీ విక్రమ్ సింగ్, ఐపీఎస్‌ను ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అల్వాల్‌లో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు సంబంధించి ఇప్పటికే ప్రతిపాదించిన అంశాలను త్వరితగతిన పూర్తి చేసి, నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. అల్వాల్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో జనాభా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో అగ్నిప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు ఫైర్ స్టేషన్ ఏర్పాటు అత్యంత అవసరమని ఎమ్మెల్యే వివరించారు. స్థానిక ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వినతిపై స్పందించిన డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్, ఐపీఎస్ ప్రతిపాదనలను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మని పటేల్, వంశీ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ముఖ్యమంత్రి చేతుల మీదగా ప్రారంభం



**శేరిలింగంపల్లి, జూన్ 24 (ప్రజాజ్యోతి):** రవీంద్రభారతిలో యావత్ ఉద్యోగుల ఎంప్లాయిస్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించే కార్యక్రమం పెద్ద ఎత్తున హైదరాబాద్ టీజీవో మెంబర్స్ నాయకులు ఈ మీటింగ్ విజయవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్. కార్యదర్శి ఎంఏ ఖాదర్.ఆశన్న. మంజుల రెడ్డి. వెంకటరమణ కోరారు.

# భర్త, అత్తమామల వేధింపులకు గురైన మహిళకు న్యాయం చేయాలని మహిళా సంఘాల డిమాండ్



**కుత్బుల్లాపూర్, జూన్ 24(ప్రజాజ్యోతి):** గాజులరామారం పరిధిలోని షిరిడి హిల్స్‌లో నివాసముంటున్న జయశ్రీ అనే మహిళకు న్యాయం చేయాలని కోరుతూ మహిళా సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం శాంతియుత ధర్నా నిర్వహించారు. బాధితురాలు జయశ్రీ తెలిపిన వివరాల ప్రకారం, నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగినప్పటికీ దాంపత్య జీవితం కేవలం 6 నెలలు మాత్రమే కొనసాగిందని, అనంతరం భర్తతో పాటు అత్తమామల నుంచి వేధింపులు తీవ్ర స్థాయిలో పెరగడంతో తాను మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురయ్యానని తెలిపారు. పరిస్థితులు భరించలేక చివరకు తల్లిదండ్రుల ఇంటికి వెళ్లాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం జరగాలని కోరుతూ మహిళా సంఘాలను ఆశ్రయించగా, బుధవారం షిరిడి హిల్స్‌లోని భర్త నివాసం వద్ద మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి శాంతియుత ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జన జాగృతి ఫోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉష, తెలంగాణ సాంస్కృతిక శాఖ సలహాదారులు దరువు అంజన్న , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మచ్కూరి సుధాకర్ , స్పందన రాష్ట్ర అధ్యక్షురాలు ఇంద్ర, మహిళా పోరాట సమితి అధ్యక్షురాలు సునీత, ఎంఆర్పీఎస్ మహిళా నాయకురాలు రేణుక మాట్లాడుతూ బాధిత మహిళకు తక్షణ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న వేధింపులను అరికట్టేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మహిళా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సీపీఎం పార్టీ మహిళా నాయకులు మరియు స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బాధితురాలికి సంఘీభావం ప్రకటించారు.

# చాలా ఆనందంగా ఉంది

**రమేష్ అనే పేద విద్యార్థి ఎంబిబిఎస్ చదవాలనే కోరికని నెరవేర్చిన శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్...... శ్రీ సొంటిరెడ్డి పున్నారెడ్డి**




**కత్బుల్లాపూర్ జూన్ 24(ప్రజాజ్యోతి)** దాదాపుగా 5 లక్షల రూపాయల ఖర్చుతో పేద విద్యార్థి రమేష్ ది నిరుపేద కుటుంబం. ఇతను చదువులో బాగా రాణిస్తున్న ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం. దీంతో ఇతను ఎంబిబిఎస్ చదవాలన ఆశను వదులుకునే ప్రయత్నంలో ఎస్పీఆర్ ట్రస్ట్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి విషయం తెలుసుకొని రమేష్ ను ట్రస్టు ద్వారా దత్తత తీసుకున్నాడు. ఐదు సంవత్సరాల పాటు సొంత ఖర్చులతో చదివించడంతో ప్రస్తుతం అతను ఎంబిబిఎస్ పొంది, బుధవారం పున్నారెడ్డి ఆశీర్వాదం తీస్తున్నాడు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ చదువుకునే పేద విద్యార్థికి తన వంతు సహాయంగా ప్రతి నెలలో వచ్చే వేతనంలో కొంత అందిస్తానని తెలిపారు.

# ఎంసీ పల్లి లో '786 చికెన్ మటన్ షాపు' ప్రారంభించిన చైర్మన్



**శామీర్ పేట్, జూన్ 24,(ప్రజాజ్యోతి)** వినియోగదారులకు అందుబాటులో నాణ్యమైన, పరిశుభ్రమైన మాంసాన్ని అందించాలని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జాం రవి అన్నారు. బుధవారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని 4వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 786 చికెన్ మరియు మటన్ షాపును ప్రారంభమైంది. ఈ దుకాణాన్ని మున్సిపాలిటీ చైర్మన్ జాం రవి ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ జాంరవి మాట్లాడుతూ......స్థానిక ప్రజలకు అందుబాటులో నాణ్యమైన, పరిశుభ్రమైన మాంసాన్ని అందించేందుకు ఇటువంటి దుకాణాలు దోహదపడతాయని అన్నారు. స్థానికంగా వ్యాపారాలు విస్తరించడం సంతోషకరమని పేర్కొంటూ, నిర్వాహకులు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ వ్యాపారంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ సిహెచ్. సరిత శ్రీనివాస్ గౌడ్, మాల కృష్ణ, యజమాని మహమ్మద్ రహమాన్, మహమ్మద్ సలీం, హుస్సేన్, నజీర్, మహ్మద్ కరీమ్, మహమ్మద్ హాసీద్, బాబు దొర, షేక్ మౌలానా, స్థానిక నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దుకాణ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సెయింట్ మైఖేల్ స్కూల్‌లో ట్రాఫిక్, సైబర్ భద్రత అవగాహన





**అల్వాల్ జూన్ 24 ప్రజా జ్యోతి** విద్యార్థుల్లో రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణ మరియు సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఆల్వాల్ ట్రాఫిక్ పోలీసులు బుధవారం సెయింట్ మైఖేల్ స్కూల్, ఆల్వాల్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబుల్-1 శ్రీ శంకర్ రాజు, అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. పవన్ కుమార్ రెడ్డి, సెయింట్ మైఖేల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి షితల్ శర్మ, ఏజీఎం శ్రీ హర్షిత్ మరియు ఫెసిలిటీస్ మేనేజర్ శ్రీ మల్లికార్జున రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రతా నిబంధనలు, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే రహదారులను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ ప్రమాదాలను నివారించే మార్గాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుపై చూపే ప్రతికూల ప్రభావాలను వివరించిన అధికారులు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా, ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్, సోషల్ మీడియా దుర్వినియోగం మరియు ఇతర సైబర్ నేరాల నుంచి రక్షణ పొందే మార్గాలపై కూడా అవగాహన కల్పించారు. వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోరాదని, డిజిటల్ వేదికలను బాధ్యతాయుతంగా వినియోగించాలని, ఆన్‌లైన్ సేవలను ఉపయోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులు, 50 మంది ఉపాధ్యాయులు పాల్గొని ఆసక్తిగా చర్చల్లో పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఇంటర్నెట్‌ను సురక్షితంగా మరియు బాధ్యతాయుతంగా వినియోగించాలని అధికారులు పిలుపునిచ్చారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి లోయోలా కళాశాలలో అవగాహన





**అల్వాల్ జూన్ 24 ప్రజా జ్యోతి** ప్రతి సంవత్సరం జూన్ 26న నిర్వహించే అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం ఆల్వాల్‌లోని లోయోలా కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలు, ఆరోగ్యం, కుటుంబం మరియు సమాజంపై వాటి దుష్పరిణామాలు, అలాగే మత్తు పదార్థాల వినియోగం మరియు అక్రమ రవాణాకు సంబంధించిన చట్టపరమైన పరిణామాల గురించి విపులంగా వివరించారు. జూన్ 26న నిర్వహించే అంతర్జాతీయ దినోత్సవం ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడి బాధ్యతను నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి "మాదకద్రవ్య రహిత సమాజం" కోసం ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటంతో పాటు తమ సహచరులు మరియు సమాజంలో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమానికి ఆల్వాల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో , శ్రీ రామ్ ప్రసాద్, ఈగల్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్, సెక్టార్ ఎస్‌ఐ రాఘవేందర్ రెడ్డి, ఆల్వాల్ పోలీస్ సిబ్బంది, కళాశాల కరస్పాండెంట్ డా. రెక్స్ ఏంజెలో, ప్రిన్సిపాల్ శ్రీ బాబు, వైస్ ప్రిన్సిపాల్ ఫా. జోసెఫ్, అధ్యాపకులు మరియు సుమారు వెయ్యి మంది విద్యార్థులు హాజరై చురుకుగా పాల్గొన్నారు. విద్యార్థులు మరియు సిబ్బంది ఉత్సాహభరిత స్పందన మధ్య కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. మాదకద్రవ్యాల రహిత, ఆరోగ్యకరమైన భవిష్యత్తు నిర్మాణానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

## రోడ్డుకు మధ్యలో ప్రమాదకరంగా మారిన మ్యాన్‌హోల్

**కర్రకు బట్టలు కట్టి హెచ్చరికలు ఏర్పాటు చేసిన స్థానికులు**



**బోయిన్‌పల్లి, జూన్ 24 (ప్రజాజ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని ఆరో వార్డులో సీఎంఆర్ పాఠశాల నుంచి ఓల్డ్ సీతారాంపురం, మర్రి రామ్‌రెడ్డి కాలనీ, ఓల్డ్ బోయిన్‌పల్లి వైపు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న మ్యాన్‌హోల్ కుంగిపోవడంతో అది ప్రమాదకరంగా మారింది. నిత్యం వందలాది మంది వాహనదారులు, పాదచారులు ప్రయాణించే ఈ మార్గంలో మ్యాన్‌హోల్ దెబ్బతినడం వల్ల రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజులు గడుస్తున్నా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టకపోవడంపై కాలనీవాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు సంభవించకుండా, వాహనదారులు మరియు సమీపంలోని పాఠశాలకు వెళ్లే విద్యార్థులు గోతిలో పడకుండా ఉండేందుకు స్థానికులు స్వయంగా మ్యాన్‌హోల్ గోతిలో కర్రకు బట్టలు కట్టి హెచ్చరిక సూచికలను ఏర్పాటు చేశారు. అధికారులు వెంటనే స్పందించి దెబ్బతిన్న మ్యాన్‌హోల్‌ను మరమ్మతు చేసి ప్రజలకు ఇబ్బందులు, ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## బోనాలు పండుగ సమన్వయ సమావేశం నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**శేరిలింగంపల్లి,జూన్ 24 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన బోనాలు--2026 సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశానికి మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, ఎంపీ ఎం.అనిల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్యేలు దానం నాగేందర్, మర్రి రాజశేఖర్ రెడ్డి,నవీన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ దయానంద్,సీనియర్ ప్రభుత్వ అధికారులు,పోలీసు శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు,వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.సమావేశంలో గజాల ఊరేగింపు, బోనాల ఉత్సవాల నిర్వహణ, భక్తుల రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, పారిశుద్ధ్య చర్యలు, తాగునీరు, ప్రజా సౌకర్యాలు మరియు అత్యవసర సేవల ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ప్రతి శాఖ చేపట్టాల్సిన బాధ్యతలు, ముందస్తు ఏర్పాట్లు,పరస్పర సమన్వయంపై ప్రత్యేకంగా చర్చించి,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.బోనాల ఉత్సవాల సందర్భంగా పరిశుభ్రమైన వాతావరణం,సమర్థవంతమైన పౌర సేవలు,భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ఏర్పాట్లు కల్పించేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అన్ని శాఖలతో సమన్వయంగా పనిచేస్తుందని కమిషనర్ తెలిపారు.

## నాన్‌స్టాప్ సింగింగ్‌తో లావణ్య సంజయ్ గుప్తాకు అంతర్జాతీయ గుర్తింపు



**హైదరాబాద్, జూన్ 24 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ గాయని, సోషియల్ జస్టిస్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ లావణ్య సంజయ్ గుప్తా నాలుగు భాషల్లో 40 మంది హీరోయిన్లకు సంబంధించిన పాటలను నాలుగు గంటల పాటు నిరాటంకంగా ఆలపించి అరుదైన ఘనత సాధించారు. ఈ ప్రతిభకు గుర్తింపుగా ఆమెకు యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ ఐకానిక్ అవార్డు ప్రదానం చేశారు. ఇదే కార్యక్రమంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించిన విద్యార్థిని సాయి వర్షినికి యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ ఐకానిక్ అవార్డు, హ్యూమన్ రైట్స్ అచీవ్మెంట్ అవార్డులను అందజేసి సత్కరించారు. విద్యా, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబరిచిన ఈ ఇద్దరు మహిళల సత్కారం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## నేడు చేవెళ్లకు కేటీఆర్ రాక ఘన స్వాగతానికి ఏర్పాట్లు

**బీఆర్ఎస్ కార్యకర్తల్లో ఉత్సాహం నాయకుల సమన్వయ సమావేశం**

**స్వాగతం పలుకనున్న మాజీ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమ్మరి రాజు**



**మొయినాబాద్ :జూన్ 24 (ప్రజా జ్యోతి)** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి (కేటీఆర్) నేడు చేవెళ్ల నియోజకవర్గానికి రానున్న సందర్భంగా పార్టీ శ్రేణులు ఘన స్వాగతానికి ఏర్పాట్లు చేస్తున్నారు. చేవెళ్ల పర్యటన నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి రాము మాట్లాడుతూ, కేటీఆర్ పర్యటన విజయవంతం కావడానికి పార్టీ కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ స్పందించే నాయకుడిగా కేటీఆర్‌కు ప్రజల్లో విశేష ఆదరణ ఉందన్నారు. అలాగే మాజీ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమ్మరి రాజు మాట్లాడుతూ, చేవెళ్లకు విచ్చేస్తున్న కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేటీఆర్ పర్యటనతో చేవెళ్ల ప్రాంతంలో రాజకీయ వాతావరణం మరింత ఉత్సాహభరితంగా మారిందని, పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొన్నదని స్థానిక నాయకులు పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి అంశాలపై కేటీఆర్ కీలక సందేశం ఇవ్వనున్నారని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రాజకీయ పార్టీ నాయకులతో సర్ పై సమావేశం



**రంగారెడ్డి జూన్ 24 (ప్రజా జ్యోతి)** ఎల్.బి. నగర్ సర్కిల్-13 పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్ల కోసం శిక్షణా కార్యక్రమం సరూర్‌నగర్‌లోని జ్యోతి క్లబ్‌లో నిర్వహించబడింది. సర్కిల్-13 ఏ ఈ ఆర్ ఓ , డి సి బి. శ్రీనివాస్ ఏర్పాటు చేసి, జూన్ 25 నుండి చేపట్టనున్న (ప్రత్యేక ఓటర్ల నమోదు/సవరణ) ప్రక్రియ గురించి వివరంగా వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సర్కిల్-13 ఏఎంసి ఎం.ఏ. ఖదీర్, ఎం. చంద్రశేఖర్ , కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన సుమారు 150 మంది బూత్ స్థాయి ఏజెంట్లు పాల్గొన్నారు.

## తెలంగాణలో హిట్లర్ పాలన

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హిట్లర్ తరహా పాలన సాగిస్తోందని, ఖమ్మం జిల్లాలో పేదల ఇళ్లను కూల్చివేస్తూ దమనకాండకు పాల్పడుతోందని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి టి. హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేదలకు రక్షణగా నిలవాల్సింది పోయి, ల్యాండ్ గ్రాబర్‌గా వ్యవహరిస్తున్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు.రఘునాథపాలెంలో ఇళ్ల స్థలాల నిర్వాసితులతో నిర్వహించిన సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రఘునాథపాలెం పరిధిలోని సర్వే నంబర్ 218లో 625 నిరుపేద కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందజేసి, గృహలక్ష్మి పథకం కింద లబ్ధి చేకూర్చామని ఆయన గుర్తుచేశారు. నిరుపేదలు అప్పులు చేసి ఇళ్ల నిర్మాణాలు చేపడితే, ప్రస్తుత ప్రభుత్వం జేసీబీలతో వాటిని కూల్చివేయడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నెల 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన చింతకాని మండలంలో నిర్వహించనున్న 'రైతు ఆశీర్వాద సభ'ను 'రైతుల క్షమాపణ సభ'గా మార్చుకోవాలని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. రైతుబంధు చెల్లింపులు, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్ల అంశాల్లో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఆయన తప్పుబట్టారు. భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పలువురు ఎమ్మెల్సీలు, ఇతర బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. గత కొంతకాలంగా రెవెన్యూ మంత్రికి వ్యతిరేకంగా భూ, మైనింగ్ సమస్యలపై బీఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో హరీశ్ రావు చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## రాయదుర్గం భూములపై వెనక్కి తగ్గిన ఎస్ బీఐ

**హైదరాబాద్ :** గత కొన్ని రోజులుగా తెలంగాణ ప్రభుత్వం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) మధ్య చర్చనీయాంశంగా మారిన రాయదుర్గం భూవివాదం పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇరు వర్గాల మధ్య జరిగిన వరుస చర్చల తర్వాత ఉద్రిక్తతలు తగ్గినట్లు సమాచారం. తాజాగా ఎస్‌బీఐ తీసుకున్న నిర్ణయాలతో ఈ వ్యవహారం త్వరలోనే ముగిసే అవకాశాలు కనిపిస్తున్నాయి.విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనలపై ఎస్‌బీఐ సానుకూలంగా స్పందించింది. ఈ భూముల వ్యవహారానికి సంబంధించి హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను వెనక్కి తీసుకోవడానికి బ్యాంక్ సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో వివాదాస్పద భూమికి బదులుగా ప్రభుత్వం సూచించిన 2.5 ఎకరాల ప్రత్యామ్నాయ స్థలాన్ని స్వీకరించేందుకు కూడా అంగీకారం తెలిపినట్లు సమాచారం.ఈ పరిణామాల నేపథ్యంలో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) అధికారులు, ఎస్‌బీఐ ప్రతినిధుల మధ్య మరోసారి సమావేశం జరగనుంది. ఈ భేటీలో మిగిలిన అంశాలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. చర్చలు సానుకూలంగా ముగిస్తే భూ వివాదానికి పూర్తిస్థాయిలో తెరపడే అవకాశం ఉంది.ఇక ఈ వివాదం కారణంగా ఎస్‌బీఐపై తెలంగాణ ప్రభుత్వం గతంలో కఠిన వైఖరి అవలంబించింది. ప్రభుత్వ శాఖలకు చెందిన పలు లావాదేవీల విషయంలో పరిమితులు విధిస్తూ అంతర్గతంగా ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ వ్యవహారం రాజకీయ, ఆర్థిక వర్గాల్లో కూడా చర్చకు దారితీసింది.అయితే ఇప్పుడు పరిస్థితి మారుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఎస్‌బీఐ వైఖరిలో మార్పు రావడంతో ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. బ్యాంక్‌తో కొనసాగుతున్న ప్రభుత్వ లావాదేవీలను తిరిగి సాధారణ స్థితికి తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ప్రభుత్వ గ్రాంట్ల నిర్వహణతో పాటు ఎస్‌బీఐకి ఉన్న లీడ్ బ్యాంక్ హోదాను కూడా కొనసాగించే అవకాశాలు ఉన్నాయి.హైకోర్టులో తదుపరి విచారణ పూర్తయిన తర్వాత ఈ అంశంపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నా యి. అప్పటివరకు ఇరు పక్షాలు చర్చల ప్రక్రియను కొనసాగించే అవకాశముంది.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**పోలీస్ కమిషనరేట్ అవగాహన సదస్సు**

**కరీంనగర్ :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 'యాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్' కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మూడవ రోజు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో దుర్షెడ్ జిల్లా పరిషద్ పాఠశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులతో మాదక ద్రవ్యాల దుర్వినియోగంకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసారు.?ముఖ్యమైన అంశాలు:?అన్ని ప్రాంతాల్లో అవగాహన..కరీంనగర్ లోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోనూ ఈ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు సీపీ కమిషనర్ ఆఫ్ పోలీస్ తెలిపారు.?యువతపై ప్రత్యేక దృష్టి: భవిష్యత్తు తరాలైన యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించేందుకు పోలీసు శాఖ నిరంతరం అవసరమైన చర్యలు చేపడుతుందని సీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, యాంటీ నార్కోటిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ స్థానిక కార్పొరేటర్ రవీందర్, ఎస్సై లక్ష్మారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెడ్ మాస్టర్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జల వనరుల పెంపుకు సమగ్ర కార్యాచరణ చేపట్టాలి




**రాయచోటి :** అన్నమయ్య జిల్లాలో జల వనరుల పెంపునకు సమగ్ర కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. బుధవారం మదనపల్లె కలెక్టరేట్లోఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఅన్నమయ్య జిల్లాలో రానున్న వర్షాలను సమర్థవంతంగా వినియోగించుకుని జల వనరుల పెంపు దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారుబుధవారం మదనపల్లి కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన ప్రత్యేక అధికారులు, డ్వామా, ఇరిగేషన్, సాగునీటి శాఖ ఏఈలు, ఏపీడీలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జల వనరుల పరిరక్షణ, వర్షపు నీటి నిల్వ, ప్రవాహాల మళ్లింపు, చెరువుల పునరుద్ధరణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్యాచరణ ప్రణాళికలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ. జిల్లాలో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన పనులను అత్యంత ప్రాధాన్యంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జూన్ నెల చివరి వారానికి చేరుకున్నప్పటికీ జిల్లాలో సాధారణ వర్షపాతంతో పోలిస్తే సుమారు 52 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. ఈ పరిస్థితి కొనసాగితే తాగునీరు, సాగునీటి సమస్యలు తీవ్రంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో వర్షాలు ప్రారంభమయ్యే అవకాశమున్నందున చెరువులు, జల వనరులు, భూగర్భ జలాల పునరుద్ధరణకు సంబంధించిన అన్ని క్షేత్రస్థాయి ధృవీకరణ (ఫీల్డ్ వెరిఫికేషన్) పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. వర్షపు నీరు ఒక్క శాతం కూడా వృథా కాకుండా నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాటర్‌షెడ్, సోర్స్ కనెక్షన్లు, క్రాస్ కనెక్షన్లు, బేసిన్ ట్రాన్స్‌ఫర్‌కు సంబంధించిన మ్యాప్‌లను పరిశీలించి అవసరమైన పనులను వెంటనే అమలు చేయాలన్నారు. ఇప్పటికే మంజూరైన పనులను వేగవంతం చేయడంతో పాటు అవసరమైన చోట టెండర్ల ప్రక్రియను ముందస్తుగా ప్రారంభించాలని సూచించారు. అదేవిధంగా, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు దాతలను (డోనర్స్) విస్తృతంగా సమీకరించాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రాబోయే వర్షాకాలాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రధాన నదుల్లో పూర్తి స్థాయి ప్రవాహాలు ప్రారంభమయ్యే వరకు చిన్న వాగులు, స్ట్రీమ్స్, సీజనల్ వాటర్ ఛానల్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వృథాగా వెళ్లిపోతున్న నీటిని చెరువులు, ట్యాంకులు, రిజర్వాయర్లకు మళ్లించడం ద్వారా తాగునీరు, సాగునీటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ట్యాంక్ టు ట్యాంక్ కనెక్టివిటీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొంటూ, ఫీడర్, లింక్ ఛానల్స్ అభివృద్ధి ద్వారా వరుసగా పలుచెరువులు నింపే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో ప్రధాన వాగులు, వాటి ప్రవాహ సామర్థ్యంపై పూర్తి స్థాయి మ్యాపింగ్ సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలో తాగునీటి అవసరాలు, భూగర్భ జలాల పెంపు, సాగునీటి భద్రత దృష్ట్యా ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమన్వయంతో పని చేస్తే ఈ ఏడాది జల వనరులను గణనీయంగా పెంచే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి,మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఆర్డీవో శ్రీనివాస్, డ్వామా పిడి వెంకటరత్నం,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ నారాయణ, పశుసంవర్తక శాఖ అధికారి,రిటైర్డ్ ఇరిగేషన్ ఎస్సీ వెంకట్రామయ్య, ఎంపీడీవోలు, ఫారెస్ట్ అధికారులు, డ్వామా, ఇరిగేషన్, సాగునీటి శాఖ ఏఈలు, ఏపీడీలు తదితరులు పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం, మదనపల్లె ప్రాంగణంలో క్యాంటీన్ నిర్వహణకు ఆసక్తి గల వ్యక్తులు / సంస్థల నుండి టెండర్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. కార్యాలయానికి వచ్చే అధికారులు, ఉద్యోగులు, సందర్శకులు మరియు ప్రజలకు నాణ్యమైన ఆహార సేవలు అందించే ఉద్దేశంతో క్యాంటీన్ నిర్వహణ చేపట్టనున్నట్లు తెలిపారు. టెండర్ నిబంధనల ప్రకారం క్యాంటీన్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు టెండర్ పొందిన వ్యక్తి లేదా సంస్థ స్వంత వ్యయంతో చేపట్టవలసి ఉంటుంది. నాణ్యమైన ఆహార పదార్థాలు, పరిశుభ్రత, సేవా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు 24-06-2026 నుండి 29-06-2026 సాయంత్రం వరకు తమ టెండర్ దరఖాస్తులను జిల్లా కలెక్టర్ కార్యాలయం, మదనపల్లెలో సమర్పించవచ్చని తెలిపారు. టెండర్ల పరిశీలన 30-06-2026 ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించబడుతుందని, ఏ టెండర్‌నైనా కారణం చూపకుండా అంగీకరించే లేదా తిరస్కరించే పూర్తి హక్కు జిల్లా పరిపాలనకు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఏదేని ఇతర వివరాలకు కలెక్టర్ వారి కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలోని మొత్తం 1,792 అంగన్వాడీ కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇండక్షన్ స్టవ్‌లు మరియు వంట పాత్రలు సరఫరా చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. మదనపల్లె కలెక్టరేట్‌లోని చాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రామసముద్రం అంగన్వాడీ కార్యకర్తలకు కలెక్టర్ చేతుల మీదుగా ఇండక్షన్ స్టవ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు ఆధునిక వంట సౌకర్యాలు అందించడం ప్రభుత్వ సంక్షేమ దృక్పథానికి నిదర్శనమన్నారు. ఇండక్షన్ స్టవ్‌ల వినియోగంతో వంట ప్రక్రియ సులభతరం కావడంతో పాటు సమయం ఆదా అవుతుందని పేర్కొన్నారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందజేసిన ఇండక్షన్ స్టవ్‌లను తప్పనిసరిగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సీడీపీవోలు, సూపర్వైజర్లకు ఆదేశాలు జారీ చేశారు. కేంద్రాల స్థాయిలో నిరంతర పర్యవేక్షణ నిర్వహించి సమర్థవంతంగా అమలు జరిగేలా చూడాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి హైమావతి, సిడిపివోలు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల కోసం ఎంత చేసినా ఒక్క అడుగు మిగిలే ఉంటుంది




**జూబ్లీహిల్స్ :** జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్ లో వెటా ఇండియా ఉమెన్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాంలో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు కవిత మాట్లాడుతూ ఈ ప్రపంచమే మహిళలకు వ్యతిరేకంగా ఉంది. ఎంత కష్టపడినా ప్రతిభ చూపినా సరే మహిళకు ఎక్కడో అడ్డుకట్ట పడుతోంది. సమాజంలో మార్పు కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. మహిళలు తమ లక్ష్యంపై నిర్ణయం తీసుకుంటే మీ మాట మీరే వినవద్దు. మహిళ సాధికారత కోసం వెటా ఇండియా సంస్థ, ఆ సంస్థ అధినేత ఝాన్సీ చేస్తున్న కృషి అభినందనీయం. మహిళల కోసం మనం ఎంత చేసినా సరే ఒక్క అడుగు మిగిలే ఉంటుంది. ఎంతో మంది మహిళలను పది మందికి ఉద్యోగాలు ఇచ్చే పారిశ్రామికవేత్తలుగా తయారు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇవ్వాళ ఇక్కడ జరుగుతున్న ఈ సదస్సుకు కూడా ఎన్నో రాష్ట్రాల నుంచి మహిళలు వచ్చారు. మహిళలంతా కూడా ఒక్కటే. మనమంతా ఒక్కటే కులం. ఇక్కడ ఉండేవి రెండే కులాలు.. ఒకటి మహిళల కులం, ఇంకొకటి మగవాళ్ల కులం. ఇవ్వాళ నేను ఒక మహిళ జడ్జి తో మాట్లాడుతూ మహిళ జడ్జిల సంఖ్య తక్కువ ఉందని అన్నాను. ఎగ్జామ్ రాసి వచ్చే మహిళ జడ్జిల సంఖ్య ఎక్కువగానే ఉంటున్నప్పటికీ ఆ తర్వాత పై స్థాయికి వెళ్లేందుకు మాత్రం వారికి అవకాశం రావటం లేదని చెబుతున్నారు. అంటే టాలెంట్, కష్టపడే గుణం ఉన్నప్పటికీ వాటి ఆధారంగా అవకాశాలు రావటం లేదు. అయినా సరే ఎంతో మంది మహిళలు ఇంటి పనులు చేసుకుంటూ కూడా ఉద్యోగాలు చేస్తున్నారు. మగవాళ్లతో పోటీ పడి మరి కష్టపడుతున్నారు.. కానీ మనకు ఎక్కడో ఒక చోట అడ్డుకట్ట ఉంటుందని అన్నారు. మంచి జాబ్ చేస్తూ ప్రమోషన్ వచ్చే సమయంలో పెళ్లి చేస్తారు. పెళ్లి, పిల్లలు అంటూ కొన్ని సంవత్సరాలు గ్యాప్ ఇచ్చాక మళ్లీ పని చేయాలంటే జూనియర్లుగా చేయాల్సి వస్తుంది. అంటే ఈ ప్రపంచమే మనకు బయాస్డ్ గా ఉంది. ఆడ, మగ సమతౌల్యం అనేది లేదు. మహిళ సాధికారత జరగాలంటే ప్రభుత్వం, ఫ్యామిలీ, సోసైటీ అందరూ హెల్ప్ చేయాలి. అన్ని రంగాల్లో 50 శాతం మహిళ ఉద్యోగులు ఉండాలని ప్రభుత్వం ఒక ఆర్డర్ ఇచ్చిన సరే ఫ్యామిలీ సహకరించదు. తెలంగాణ వచ్చాక పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు సాధించుకున్నాం. కానీ ఆ 33 శాతం కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ కావటం లేదు. అంటే మహిళలకు ఇంట్లో, సోసైటీ నుంచి సపోర్ట్ ఉండటం లేదు. ఇప్పటికీ కూడా కొంచెం భిన్నంగా ఉంటే అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

నేను ఒక రాజకీయ నాయకురాలిగా ఏదైనా మాట్లాడితే లక్ష మంది వరకు నన్ను ట్రోల్ చేసే ప్రయత్నం చేస్తారు. నేను మాట్లాడిన అంశంపై కాకుండా జెండర్ బేస్డ్ గా మాట్లాడుతుంటారు. అంటే ఈ ప్రపంచమే మనకు వ్యతిరేకంగా ఉంది. వెటా లాంటి ఆర్గనైజేషన్స్ ద్వారా కొంత మార్పు వస్తుంది. ఇప్పటికీ 2026 లో కూడా మన రాష్ట్రంలో 15-19 ఏళ్లలో పెళ్లై అమ్మలు అయిన వాళ్లు 7.2 శాతం ఉన్నారు. ప్రభుత్వాలు టీనేజ్ మ్యారేజ్ లను తగ్గించేందుకు ఎంత ప్రయత్నం చేసిన సరే పెద్దగా మార్పు రావటం లేదు. హైదరాబాద్ లో కూడా టీనేజ్ మదర్స్ 2.7 శాతం ఉన్నారు. అంటే ఆడపిల్లలకు పెళ్లి చేసి పంపిస్తే మన బాధ్యత తీరిందని తల్లితండ్రులు భావిస్తున్నారు. సమాజంలో ఒక్క రోజులో మార్పు రాదు. అందుకు ఆడ, మగ అందరూ కృషి చేయాలి. ఇప్పుడున్న యువత సోషల్ మీడియాలో ఫాలోవర్స్, లైక్స్ కోసం ఆలోచిస్తోంది. అది అల్గరిథమ్ బేస్డ్ గా ఉంటుంది. అలా కాకుండా సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో ఉండాలి. ఇంటర్ నెట్, ఇప్పుడొచ్చిన ఏఐ కూడా బయాస్డ్ గా ఉంటుంది. అంటే గతంలో మహిళల మీద ఉండే వార్తలను, అభిప్రాయాలను బట్టే ఏఐ సమాచారం అందిస్తుంది. అందుకే మీరు ఎలా ఉన్నారన్నది మ్యాటర్ కాదు. మీ మనసులో ఉన్న లక్ష్యం కోసం ఎలా కష్టపడతారన్నదే మ్యాటర్. నిర్ణయం తీసుకోనే వద్దు.. తీసుకుంటే మాత్రం మీ మాట మీరే వినకుండా కష్టపడాలని అన్నారు.

## ఏసీ బస్సుల్లో కూడా ఉచిత ప్రయాణం..

ఏపీ ప్రజలకు రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీపికబురు చెప్పారు. ఏసీ ఎలక్ట్రిక్ బస్సుల్ని పల్లె వెలుగు సర్వీసుల్లాగే గ్రామాలకు కూడా నడుపుతామన్నారు. ఈ ఏసీ బస్సుల్లో కూడా స్త్రీ శక్తి పథకం అమలు చేస్తారు. 2029 నాటికి మొత్తం 5,210 బస్సులు ఆర్టీసీలోకి తీసుకుంటామన్నారు.. 2031 నాటికి ఆర్టీసీలో పూర్తిగా విద్యుత్, సీఎన్‌జీ బస్సులే ఉంటాయన్నారు. రాష్ట్రంలో మహిళల కోసం అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకం ఇప్పటి వరకు 73.62 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలతో సూపర్ సక్సెస్ అయ్యిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉచిత బస్సు ప్రయాణలకు సంబంధించి సబ్సిడీ కింద రోజుకు రూ.8.50 కోట్లు చెల్లిస్తోందన్నారు. దివ్యాంగ శక్తి పథకానికి మంచి ఆదరణ వస్తోందని.. ఇప్పటి వరకు 38.22 లక్షల ప్రయాణాలు చేశారన్నారు. స్త్రీశక్తి, దివ్యాంగ శక్తి పథకాల అమలు చేసిన తర్వాత బస్సుల అక్యుపెన్సీ 69 శాతం నుంచి 92 శాతానికి పెరిగిందన్నారు. కేంద్రం సహకారంతో రాష్ట్రానికి వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులను మంజూరైనట్లు మంత్రి తెలిపారు. వచ్చే ఐదేళ్లలో మొత్తం 8321 విద్యుత్ బస్సులను జీసీసీ (గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్) విధానం ద్వారా దశలవారీగా ప్రవేశపడతామన్నారు. పీఎం ఈ-బస్ సేవ పథకం కింద 750 విద్యుత్ బస్సుల్ని 11 నగరాల్లోని 12 డిపోలకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ 750 బస్సులు ఆగస్టు నెల నుంచి దశల వారీగా అందుబాటులోకి వస్తాయన్నారు. కేంద్రం తిరుపతికి అదనంగా 300 ఈ-బస్సులను మంజూరు చేయగా.. టెండర్ల ప్రక్రియ మొదలైందన్నారు. కేంద్రానికి ఏపీ తరపున పూర్వోదయ పథకం కింద బస్సుల కేటాయింపు కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు. ఆర్టీసీకి సంబంధించిన భూమిని, ఆర్టీసీ డిపోను ఎవరికీ అప్పగించే ఉద్దేశం లేదన్నారు. ఆర్టీసీ పరిధిలోనే ఉంటాయన్నారు మంత్రి. ఆర్టీసీలోకి తీసుకొచ్చే ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో ఉద్యోగులు, కార్మిక సంఘాలు ఎలాంటి అపోహలు అవసరం లేదన్నారు రవాణాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటీ కృష్ణబాబు. జీసీసీ విధానంలో ఆర్టీసీ యాజమాన్య హక్కులు, డ్రైవర్ల నిర్వహణ, ఆదాయ నిర్వహణ, కార్యకలాపాల పర్యవేక్షణ ఆర్టీసీ ఆధీనంలోనే ఉంటాయన్నారు. ఆ ఎలక్ట్రిక్ బస్సులకు సంబంధించి ప్రైవేటు భాగస్వామ్య సంస్థలకు బస్సుల నిర్వహణ, ఛార్జింగ్ పాయింట్ల మౌలిక సదుపాయాల నిర్వహణ మాత్రమే ఉంటుందన్నారు. ఈ విద్యుత్ బస్సులకు సంబంధించి ఆర్టీసీ డ్రైవర్లు, మెకానిక్‌లకు ప్రత్యేకంగా శిక్షణ అందిస్తామన్నారు..

## ఉద్యోగుల పట్ల సీఎం చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథం..

**మెమో-57 చారిత్రాత్మక నిర్ణయం..**
**హర్షం వ్యక్తం చేసిన చీర్ల కిరణ్**
**అర్హులైన టీటీడీ ఉద్యోగులకు కూడా పాత పెన్షన్ అమలు చేయాలి..**

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చీర్ల కిరణ్ పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన మెమో నెం.57 ద్వారా అర్హులైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం (ఒపీస్ ) వర్తింపజేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఆయన హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు. ఉద్యోగుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపుతున్న మానవతా దృక్పథానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీపీఎస్ అమలుకు ముందు నియామక ప్రక్రియ పూర్తయి, పరిపాలనా కారణాల వల్ల ఆలస్యంగా విధుల్లో చేరిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. అదే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానాలు (టీటీడీ)లో కూడా మేనేజ్‌మెంట్ పరమైన ఆలస్యాల కారణంగా 2004లో ఉద్యోగాలు పొందాల్సిన అనేక మంది అభ్యర్థులకు 2005లో నియామకాలు లభించాయని, దీంతో వారు పాత పెన్షన్ విధానానికి అర్హులైనా కొత్త పెన్షన్ విధానం (సిపిస్ ) పరిధిలోకి వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. మెమో-57 స్ఫూర్తిని కొనసాగిస్తూ, టీటీడీలో మేనేజ్‌మెంట్ ఆలస్యం వల్ల అన్యాయానికి గురైన అర్హులైన ఉద్యోగుల పరిస్థితిని కూడా ప్రభుత్వం మరియు టీటీడీ సానుకూలంగా పరిశీలించి, వారికి సైతం పాత పెన్షన్ విధానం అమలు చేయాలని చీర్ల కిరణ్ కోరారు. రాష్ట్రంలో ఇంకా సిపిస్ పరిధిలో ఉన్న ఉద్యోగుల సమస్యలను కూడా ప్రభుత్వం దశలవారీగా పరిష్కరించి, ఉద్యోగుల భవిష్యత్ భద్రతకు మరిన్ని చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## మంగళంలో మహిళలకు ఉచిత మగ్గం వర్క్ శిక్షణ ప్రారంభం

**చేతివృత్తులతోనే ఆర్థికాభివృద్ధి...**
**మహిళలు ఆర్థికంగా ఎదగాలి: ' రాస్' డైరెక్టర్ వి. నాగరాజు..**

**రేణిగుంట :** రాస్ జన శిక్షణ సంస్థాన్,తిరుపతి వారి ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ మండలం మంగళం నందు మహిళలకు మగ్గం వర్క్ (ఆర్య వర్క్) పై మూడు నెలల ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాస్ డైరెక్టర్ వి.నాగరాజు మరియు జన శిక్షణ సంస్థాన్ ప్రోగ్రాం ఆఫీసర్ బి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో వి.నాగరాజు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే చేతివృత్తులు నేర్చుకుని అభివృద్ధి చెందాలని తెలియజేశారు. నేటి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కుటుంబంలో ప్రతి ఒక్కరూ పనిచేస్తూ ముందుకు సాగాలని తెలిపారు. అంతే కాకుండా జన శిక్షణ సంస్థాన్ నిర్వహించే వివిధ రకాల చేతి వృత్తుల పై శిక్షణ తీసుకోవాలని కోరారు. తరువాత బి . సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చేతివృత్తులతోపాటు ప్రతి మహిళ పొదుపు సంఘాల్లో చేరి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని. అలాగే రాస్ నిర్వహించే వివిధ కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వర్క్ నేర్చుకోవడానికి వచ్చినటువంటి మహిళలందరికీ ఉచితంగా ముడి సరుకుని అందించారు. ఈ కార్యక్రమంలో రాస్ ఫీల్డ్ ఆఫీసర్ డి . నాగరాజు ,శ్రీదేవి ,క్లస్టర్ లీడర్లు వెంకటలక్ష్మి, నేర్పించే టీచర్ పి.లావణ్య మరియు 40 మంది మహిళలు పాల్గొన్నారు.

## హిజ్రాల వేధింపులు అరికట్టండి ఐకాసా నాయకులు

**ఆళ్లగడ్డ :** ఆళ్లగడ్డ పట్టణంలో వ్యాపారులు హిజ్రాల ఆగడాలతో అల్లాడిపో తున్నారు.. ఆళ్లగడ్డ పట్టణంలోని టీబీ రోడ్డులోని ప్రధాన రహదారిలో ఉన్న దుకాణదారుల వద్ద సోమవారం నుండి గురువారం వరకు ప్రతిరోజు ఎవరో ఒకరు హిజ్రాలు రావడం డబ్బులు అడగడం ఇవ్వని వారిపై అసభ్య పదజాలంతో దూషించి వారికి అంగాంగ ప్రదర్శనలు చేయించడం లాంటివి చేస్తూ ఉండటంతో దుకాణదారులు బెంబేలెత్తిపో తున్నారు. అంతేకాక ద్విచక్ర వాహనదారులు ఆటోల వద్ద పట్టణ శివారులలోని మలుపుల వద్ద మాటు వేసి వాహనాలను ఆపి వారి వద్ద నుంచి కూడా దౌర్జన్యంగా డబ్బులను డిమాండ్ చేస్తున్నారని ఐకాసా నాయకులు పెన్నెం సుధాకర్, బీరువాళ్ళ భాషాలు తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణంలో వ్యాపారాలు చేసుకోవాలంటే వీళ్లకు నజరాణాలు ఇవ్వవలసి వస్తుందని అన్నారు. రౌడీలు, గుండాలను మించి హిజ్రాలు డబ్బులు వసూలు చేస్తున్నారని జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష మాలల సంక్షేమం మరియు అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పెన్నెం సుధాకర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆళ్లగడ్డ పట్టణంలోని పోలీసు వారు హిజ్రాలపై కఠిన చర్యలు తీసు కోవాలని వారిని ఆళ్లగడ్డ పట్టణంలోనికి ప్రవేశించ కుండా నిషేధం విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష, సభ్యుడు హుస్సేన్ భాష, వలి భాష, రాష్ట్ర మాలల సంక్షేమం మరియు అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాకర్ మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఐటీ కారిడార్‌లో 5 ఎకరాల భూమికి హైడ్రా ఫెన్సింగ్

**రూ. వేయి కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా**

**హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ విలేజ్‌లోని 5 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా మంగళవారం కాపాడింది. సర్వే నంబరు 42లో మెటల్ చార్మినార్ నుంచి హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌కు వెళ్లే మార్గంలో అత్యంత విలువైన భూమిని కాజేయాలని కొంతమంది ప్రయత్నించారు. అక్కడ రెండు తాత్కాలిక షెడ్డులు వేసి ఒక గదిని కూడా నిర్మించారు. 5 ఎకరాల చుట్టూ రేకుల షీట్లతో ప్రహరీ కూడా నిర్మించే క్రమంలో హైడ్రాకు రెవెన్యూ శాఖ నుంచి ఫిర్యాదు అందింది. ఎన్నో ఏళ్లుగా ఈ భూమి తనదిగా చెబుతూ ఎవరినీ అటువైపు రానీయకుండా అడ్డుకుంటున్న పరిస్థితుల్లో శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారుల విజ్ఞప్తి మేరకు హైడ్రా రంగంలోకి దిగింది. రెండు తాత్కాలిక షెడ్డులతో పాటు.. నిర్మించిన గదితో పాటు ఫెన్సింగ్‌ను హైడ్రా తొలగించింది. మొత్తం ఆక్రమణలు తొలగించిన తర్వాత 5 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. అలాగే ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. ఈ భూమి విలువ దాదాపు రూ. వెయ్యికోట్ల వరకూ ఉంటుందని అంచనా.

## తెలంగాణ రక్షణ సేన నాయకులపై కాంగ్రెస్ నేతల దాడి

**ములుగు :** గోదావరిలో ఇసుక తవ్వకాలను పరిశీలించేందుకు ఏటూరునాగారం వెళ్లిన టీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నేతలు దాడికి దిగారు. క్వారీల వరకు వెళ్లకుండా అడ్డుకొని దాడి చేసారు. దాడికి పాల్పడిన వారు మంత్రి సీతక్క అనుచరులని టీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. సీతమ్మ సాగర్ మల్టీ పర్పస్ ప్రాజెక్టు ముంపు పేరుతో ములుగు జిల్లా మంగపేట మండలం వాడగూడెంలో గోదావరి నదిలో భారీ ఎత్తున ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. తెలంగాణ రక్షణ సేన నాయకులు ఇసుక తవ్వకాలను పరిశీలించేందుకు బుధవారం మధ్యాహ్నం వెళ్లారు. టీఆర్ఎస్ నాయకులను అడ్డుకొని దాడికి తెగపడ్డ రు. వీడియోలు తీస్తున్న సెల్ ఫోన్లు లాక్కొని విసిరేసారు. గోదావరి నది నుంచి వెళ్లిపోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటామని హెచ్చరించారు.

## కోతుల దాడిలో మహిళకు గాయాలు

**హైదరాబాద్ :** హైదరాబాద్లో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. విద్యానగర్లో నివాస ప్రాంతాల్లోకి చొరబడిన కోతుల గుంపు బీభత్సాన్ని సృష్టించాయి. ఈ కోతుల గుంపు స్థానికుల్లో భయాందోళనలు సృష్టిస్తోంది. తాజాగా మహిళపై ఒక్కసారిగా కోతుల గుంపు దాడి చేసింది. దాడిలో మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన మహిళను స్థానికులు ఆస్పత్రికి తరలించారు. తరచూ కాలనీల్లో సంచరిస్తున్న కోతుల గుంపులతో పిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయాందోళనలో వున్నారని స్థానికులు అంటున్నారు. కోతుల దాడులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కాలనీవాసుల డిమాండ్. జీహెచ్ఎంసీ, అటవీ శాఖ అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేసారు. కోతులను పట్టుకుని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేసారు.

## బిజినెస్

# 300 నగరాలకు ‘అమెజాన్ నౌ’ విస్తరణ




**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా 300 నగరాలకు తన క్విక్ కామర్స్ సర్వీస్ ‘అమెజాన్ నౌ’ను విస్తరించనున్నట్లు అమెజాన్ ప్రకటించింది. ఈ విస్తరణతో భారతదేశంలోనే అతిపెద్ద ‘నిమిషాల్లో డెలివరీ’ నెట్‌వర్క్‌ను నిర్మించాలన్న లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోంది. ప్రారంభించినప్పటి నుంచి ప్రతి త్రైమాసికంలో అమెజాన్ నౌ ఆర్డర్లు రెట్టింపు అవుతున్నాయని, దీంతో ఇది అమెజాన్ ఇండియా చరిత్రలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ–కామర్స్ వ్యాపార విభాగంగా నిలిచిందని కంపెనీ తెలిపింది. ప్రస్తుతం బెంగళూరు, ఢిల్లీ–ఎన్‌సీఆర్, ముంబై, పుణె, హైదరాబాద్, అమృత్‌సర్, కొచ్చి తదితర 15కు పైగా మెట్రో, నాన్–మెట్రో నగరాల్లో అమెజాన్ నౌ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటికే 5 కోట్లకు పైగా వినియోగదారులకు ఈ సేవ చేరువైంది. కిరాణా వస్తువులు, పండ్లు, కూరగాయలు, ఫ్రోజెన్ ఫుడ్, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు, ఫ్యాషన్, బ్యూటీ ఉత్పత్తులు, చిన్న గృహోపకరణాలు, కిచెన్ వస్తువులు తదితర వేలాది ఉత్పత్తులను నిమిషాల్లోనే వినియోగదారులకు అందిస్తోంది. భారత్ పర్యటనకు వచ్చిన కంపెనీ సీఈఓ ఆండీ జెస్సీ ముంబైలోని అమెజాన్ మైక్రో ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్‌ను సందర్శించారు. దేశవ్యాప్తంగా వినియోగదారుల అవసరాలను మరింత వేగంగా తీర్చేందుకు మైక్రో ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు, అర్బన్ ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్ల నెట్‌వర్క్‌ను విస్తరించాలని అమెజాన్ యోచిస్తోంది. ప్రస్తుతం లక్షల సంఖ్యలో ఉత్పత్తులను అదే రోజు లేదా మరుసటి రోజు డెలివరీ చేయగల సామర్థ్యాన్ని సంస్థ కలిగి ఉందని వెల్లడించింది. ఇదే సందర్భంగా డెలివరీ అసోసియేట్‌ల సంక్షేమం కోసం ‘సమ్మాన్’ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా అమెజాన్ ప్రారంభించింది. ఇటీవల ప్రకటించిన 30 కోట్ల డాలర్ల పెట్టుబడిలో భాగాన్ని ఈ కార్యక్రమం విస్తరణకు వినియోగించనుంది. ఇందులో డెలివరీ సిబ్బంది పిల్లలకు విద్యా స్కాలర్‌షిప్‌లు, ఆరోగ్య, జీవిత బీమా, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రాప్యత, ఆర్థిక చేరిక కార్యక్రమాలు, రోడ్డు భద్రతా చర్యలు వంటి పలు ప్రయోజనాలు అందించనున్నారు. అలాగే ఈ ఏడాదిలో ‘ఆశ్రయ్’ విశ్రాంతి కేంద్రాల సంఖ్యను 250కు పెంచి, పరిశ్రమలోని అన్ని డెలివరీ అసోసియేట్‌లకు అందుబాటులో ఉంచనున్నట్లు అమెజాన్ వెల్లడించింది.

# ‘టాటా’ భారీ ప్లాన్: అయిదేళ్లలో రూ.40,000 కోట్ల పెట్టుబడి

**న్యూఢిల్లీ:** దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ లిమిటెడ్ (టీఎంపీవీ) వచ్చే అయిదేళ్లలో రూ.37,500 కోట్ల నుంచి రూ.40,000 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించింది. 2031 ఆర్థిక సంవత్సరం (ఎఫ్‌వై31) నాటికి దేశీయ ప్యాసింజర్ వాహనాల మార్కెట్లో 20 శాతం వాటాను సాధించడంతో పాటు వార్షిక విక్రయాలను ప్రస్తుత 6.4 లక్షల యూనిట్ల స్థాయి నుంచి 12 లక్షల యూనిట్లకు పైగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇన్వెస్టర్ల సమావేశంలో టాటా మోటార్స్ ప్యాసింజర్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో శైలేష్ చంద్ర ఈ వివరాలను వెల్లడించారు.




**ఆరు కొత్త మోడళ్లు.. ఉత్పత్తి సామర్థ్యం పెంపు**

కంపెనీ ప్రస్తుతం ఏడాదికి 9 లక్షల వాహనాల ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది. రానున్న 2--3 ఏళ్లలో అదనంగా మరో 4 లక్షల యూనిట్ల సామర్థ్యాన్ని జోడించి మొత్తం ఉత్పత్తి సామర్థ్యాన్ని 13 లక్షల యూనిట్లకు పెంచనున్నట్లు శైలేష్ చంద్ర తెలిపారు. అలాగే ఎఫ్‌వై31 నాటికి ఆరు కొత్త మోడల్ శ్రేణులను మార్కెట్లోకి తీసుకురానుంది. దీంతో కంపెనీ మొత్తం మోడల్ శ్రేణుల సంఖ్య ప్రస్తుతం ఉన్న తొమ్మిది నుంచి 15కు చేరనుంది. అధిక వృద్ధి అవకాశాలు ఉన్న విభాగాలతో పాటు ఇప్పటివరకు ప్రవేశించని కొత్త ఈవీ విభాగాల్లోనూ ఈ మోడళ్లు అందుబాటులోకి రానున్నాయి.

**పోర్ట్‌ఫోలియోలో 30% ఈవీ వాటా లక్ష్యం**

భవిష్యత్తు అంతా మల?ట--పవర్‌ట్రెయిన్ (ఈవీ, సీఎన్‌జీ, పెట్రోల్/డీజిల్) దేనని శైలేష్ చంద్ర స్పష్టం చేశారు. ఎఫ్‌వై31 నాటికి టాటా మోటార్స్ తన సొంత పోర్ట్‌ఫోలియోలో 30 శాతం ఈవీ భాగస్వామ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం 10 ఈవీ మోడళ్లను అందుబాటులోకి తీసుకురానుంది. రాబోయే రోజుల్లో కంపెనీ సాధించే అదనపు విక్రయాల్లో ఈవీ, సీఎన్‌జీ వాహనాలదే కీలక పాత్ర కానుంది. “ఎఫ్‌వై20 నుంచి ఎఫ్‌వై26 మధ్య కంపెనీ మార్కెట్ వాటా 9 శాతం పాయింట్లు పెరిగిందని, ఎఫ్‌వై26 నుంచి ఎఫ్‌వై31 మధ్య మరో 5--6 శాతం పాయింట్ల వృద్ధితో 20 శాతం మార్కెట్ వాటాను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాము” అని శైలేష్ చంద్ర తెలిపారు.

**ఆటో పరిశ్రమ అంచనాలు**

దేశీయ ప్యాసింజర్ వాహనాల మార్కెట్ ఎఫ్‌వై26 లోని 47 లక్షల యూనిట్ల నుండి ఎఫ్‌వై31 నాటికి 64 లక్షల యూనిట్లకు పెరుగుతుందని శైలేష్ చంద్ర అంచనా వేశారు. కొనుగోలుదారుల ఆదాయాలు పెరగడం, ఆధునిక సాంకేతికత తోడవ్వడంతో ప్రస్తుతం ఉన్న కార్ల సగటు ధర రూ.11--12 లక్షల నుండి ఎఫ్‌వై 31 నాటికి రూ.15 లక్షలకు చేరనుందన్నారు. దేశీయంగా ఈవీ విక్రయాలు ఎఫ్‌వై31 నాటికి 10.11 లక్షల యూనిట్లకు (మొత్తం మార్కెట్లో 15--20% వాటా) చేరుకుంటాయని అభిప్రాయపడ్డారు. కాగా, గత ఆర్థిక సంవత్సరంలో 2.2 లక్షలుగా ఉన్న ఈవీ విక్రయాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి 3.5 లక్షల యూనిట్లకు చేరుకోవచ్చని శైలేష్ చంద్ర తెలిపారు.

# భారీ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు.. ఐటీ, బ్యాంకింగ్, రియల్టీ షేర్లలో బలంగా కొనుగోళ్లు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం భారీ లాభాలతో ముగిశాయి. ముఖ్యంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ రియల్టీ రంగాల షేర్లలో బలమైన కొనుగోళ్లు జరగడంతో మార్కెట్లు లాభాల బాట పట్టాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 790.54 పాయింట్లు లాభపడి 76,991.22 వద్ద స్థిరపడింది. నిఫ్టీ (చీఅట్ఎ) 197.55 పాయింట్లు పెరిగి 24,021.65 వద్ద ముగిసింది. ట్రేడింగ్ సెషన్ ఆరంభం నుంచే మార్కెట్లలో సానుకూల సెంటిమెంట్ కనిపించింది. కీలక రంగాల్లో ఇన్వెస్టర్లు షేర్లను కొనుగోలు చేయడంతో సూచీలు మంచి లాభాలను నమోదు చేశాయి. నిఫ్టీలో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ట్రెంట్ షేర్లు అత్యధికంగా లాభపడి టాప్



గెయినర్స్‌గా నిలిచాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ ఐటీ, నిఫ్టీ రియల్టీ సూచీలు రెండు శాతానికిపైగా లాభపడి మార్కెట్ ర్యాలీని నడిపించాయి. నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ సూచీలు కూడా మంచి లాభాలను నమోదుచేశాయి. అయితే నిఫ్టీ ఆటో, నిఫ్టీ మెటల్ సూచీలు నష్టాలతో ముగిశాయి. లాభాల స్వీకరణ కారణంగా ఈ రంగాల్లో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. బ్రాడర్ మార్కెట్లలో నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.10 శాతం, స్మాల్‌క్యాప్ 0.39 శాతం స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. టెక్నికల్ నిపుణుల ప్రకారం.. నిఫ్టీకి 24,100 స్థాయివద్ద తక్షణ ప్రతిఘటన ఎదురవుతోంది. దీనిని అధిగమిస్తే బుల్లిష్ ట్రెండ్ కొనసాగి 24,200, ఆపై 24,400 స్థాయిలకు చేరే అవకాశం ఉంది. మరోవైపు 24,000 మార్క్ తక్షణ మద్దతుగా, 23,900–23,800 జోన్ కీలక సపోర్ట్‌గా పనిచేస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# వన్డే బ్యాటర్లలో గిల్‌కు రెండో ర్యాంక్.. టెస్టు బౌలర్లలో బుమ్రాతో సమంగా హెన్రీ

**దుబాయ్:** మేటి వన్డే బ్యాటర్ల జాబితాను ఐసీసీ రిలీజ్ చేసింది. భారత కెప్టెన్ శుభమన్ గిల్ ఆ ర్యాంకుల్లో రెండో స్థానంలో నిలిచాడు. ఇక టెస్టు బౌలింగ్ ర్యాంకుల్లో టాప్ ప్లేస్‌లో ఉన్న జస్ప్రీత్ బుమ్రాకు సమంగా కివీస్ బౌలర్ మ్యాచ్ హెన్రీ వచ్చేశాడు. ఆ ఇద్దరూ ఇప్పుడూ టెస్టు బౌలింగ్ ర్యాంక్‌లో సమంగా ఉన్నారు. ఇక వన్డే బ్యాటింగ్‌లో కివీస్ బ్యాటర్ డారెల్ మిచెల్ తొలి స్థానంలో ఉన్నాడు. గిల్, మిచెల్ మధ్య 24 రేటింగ్ పాయింట్స్ తేడా ఉన్నది. ఇటీవల ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో గిల్ అద్భుతంగా రాణించాడు. దీంతో అతని ర్యాంకు మెరుగుపడింది. ఇక ఆఫ్ఘన్‌తో జరిగిన మూడో వన్డేలో అతనికి బ్యాటింగ్ రాలేదు. ఆ మ్యాచ్‌లో ఇండియా 9 వికెట్ల తేడాతో నెగ్గింది. ఇక రెండు వన్డేల్లో అతను 84, 154 రన్స్ స్కోరు చేశాడు. ఇషాన్ కిషణ్ 21 స్థానాలను దాటి ప్రస్తుతం 43వ ర్యాంక్‌కు చేరుకున్నది. వన్డే బౌలర్లలో అర్షదీప్ సింగ్ 22, ప్రసిద్ధ కృష్ణ 58, వాషింగ్టన్ సుందర్ 71వ స్థానంలో ఉన్నారు. ఆఫ్ఘనిస్థాన్‌తో సిరీస్‌లో ఆడని కోహ్లి ప్రస్తుతం మూడవ స్థానంలో ఉన్నాడు. ఇక రోహిత్ శర్మ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక టెస్టుల్లో కివీస్ బౌలర్ మ్యాట్ హెన్రీ దూసుకొస్తున్నాడు. బుమ్రాతో కలిసి అతను నెంబర్ వన్ స్థానాన్ని ఆక్రమించేశాడు. ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టులో అతను అద్భుతంగా బౌలింగ్ చేశాడు.



సుమారు 36 ఏళ్ల తర్వాత మళ్లీ కివీస్ బౌలర్ టాప్ ర్యాంకులో నిలిచాడు. గతంలో జాక్ కోవ్, రిచర్డ్ హాడ్లీ ఆ అగ్రస్థానానికి చేరుకున్నారు. ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టులో మ్యాట్ హెన్రీ 11 వికెట్లు తీసుకున్నాడు.

# మహిళా క్రికెట్‌కు భారీ బూస్ట్.. ఐసీసీ మార్గదర్శకాలపై సచిన్ హర్షం

మహిళా క్రికెటర్ల కోసం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్రవేశపెట్టిన నూతన మార్గదర్శకాలపై క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ హర్షం వ్యక్తంచేశారు. ప్రసవానంతరం మహిళా క్రీడాకారిణులు తిరిగి మైదానంలోకి అడుగుపెట్టేందుకు రూపొందించిన ఈ నిబంధనలు, మహిళా క్రికెట్‌కు భారీ ఊతమని ఆయన అభివర్ణించారు. మాతృత్వం, వృత్తిగత కెరీర్‌ను సమన్వయం చేసుకునేందుకు ఈ మార్గదర్శకాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఐసీసీ తాజాగా ‘రిటర్న్ టు ప్లే పోస్ట్–ప్రెగ్నెన్సీ గైడ్‌లైన్స్’ను విడుదల చేసింది. గర్భధారణకు ముందు, గర్భధారణ సమయంలో, ప్రసవం తర్వాత క్రీడాకారిణుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరు దశల విధానాన్ని ఇందులో పొందుపరిచారు. ప్రపంచవ్యాప్తంగా మహిళా క్రికెటర్ల కోసం ఒక నిర్దిష్ట కార్యాచరణను రూపొందించడం ఇదే తొలిసారి. మాతృత్వం కారణంగా ఏ క్రీడాకారిణి కూడా తన దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని కోల్పోకూడదనే ఉద్దేశంతోనే ఈ మార్గదర్శకాలను తీసుకొచ్చినట్లు ఐసీసీ ఛైర్మన్ జై షా తెలిపారు. గతంలో చాలామంది క్రీడాకారిణులు కుటుంబ బాధ్యతల నిమిత్తం కెరీర్ మధ్యలోనే వీడ్కోలు పలకాల్సి వచ్చేది. ఈ నూతన విధానం ప్రతిభావంతులైన క్రీడాకా రిణులు ఆటలో సుదీర్ఘకాలం కొనసాగేందుకు తోడ్పడుతుందని ఆయన ఆకాంక్షించారు.



## స్పోర్ట్స్

# శతక్కొట్టిన హర్షిత్ చౌదరి.. బోణీ కొట్టిన వరంగల్




తెలంగాణ టీ20 లీగ్–2026 (టీజీ20)లో మూడో శతకం నమోదైంది. వరంగల్ వారియర్స్ ఓపెనర్ హర్షిత్ చౌదరి శతక్కొట్టాడు. ఖమ్మం ఏసెస్‌తో బుధవారం నాటి మ్యాచ్‌లో 48 బంతుల్లో హర్షిత్ వంద పరుగుల మార్కు అందుకున్నాడు. అతడి శతక ఇన్నింగ్స్‌లో తొ మ్మిది ఫోర్లు, ఆరు సిక్సర్లు ఉన్నాయి.

**వరంగల్‌కు తొలుత ఓటమి**


కాగా జూన్ 21న టీజీ20 లీగ్ మొదలైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వరంగల్ వారియర్స్ కెప్టెన్ అమన్ రావు లీగ్‌లో తొలి సెంచరీ నమోదు చేశాడు. ఉప్పల్ వేదికగా సోమవారం మెదక్ ఫాల్కన్స్‌పై 32 బంతుల్లోనే శతక్కొట్టాడు. తద్వారా లీగ్‌లో మొట్టమొదటి సెంచరీని తన పేరిట లిఖించుకున్నాడు ఈ కరీంనగర్ అబ్బాయి. అయితే, ఆ వెంటనే మెదక్ సారథి తిలక్ వర్మ కూడా సెంచరీ చేసి.. లీగ్‌లో రెండో శతకం నమోదు చేయడంతో పాటు.. వరంగల్‌పై తన జట్టుకు విజయం అందించాడు.

**ఖమ్మం స్కోరు 202**

తాజాగా తమ రెండో మ్యాచ్‌లో భాగంగా ఖమ్మం ఏసెస్‌ను ఎదుర్కొన్న వరంగల్.. టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన ఖమ్మం 19.2 ఓవర్లలో 202 పరుగులకు ఆలౌట్ అయింది. ఖమ్మం బ్యాటర్లలో మయాంక్ గుప్త (54), మికిల్ జైస్వాల్ (54) అర్ధ శతకాలతో రాణించారు.

**చెలరేగిన హర్షిత్.. వరంగల్ బోణీ**

వరంగల్ బౌలర్లలో మహ్మద్ అబ్దుల్ మాలిక్, అభిషేక్ చెరో మూడు వికెట్లు కూల్చగా.. క్రాంతి పల్లెపాటి రెండు, హుసేన్ ఒక వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన వరంగల్ ఆదిలోనే కెప్టెన్ అమన్‌రావు (7) వికెట్ కోల్పోగా.. మరో ఓపెనర్ హర్షిత్ చౌదరి శతకంతో చెలరేగాడు. మొత్తంగా 62 బంతులు ఎదుర్కొన్న హర్షిత్ పదకొండు ఫోర్లు, ఏడు సిక్సర్ల సాయంతో 121 పరుగులు చేశాడు. మిగిలిన వారిలో రిషికేత్ సిసోడియా (27) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోరు చేశాడు. ఇక ఆఖరి వరకు అజేయంగా నిలిచి సిక్సర్‌తో వరంగల్‌ను విజయతీరాలకు చేర్చాడు హర్షిత్ చౌదరి. ఫలితంగా 18.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన వరంగల్.. ఖమ్మంపై ఐదు వికెట్ల తేడాతో (208–5) విజయం సాధించింది. ఇక సీజన్‌లో వరంగల్‌కు ఇదే తొలి గెలుపు. టీమిండియా స్టార్ మహ్మద్ సిరాజ్ వరంగల్ జట్టుతో పాటు స్టేడియానికి వచ్చినప్పటికీ.. అతడు విశ్రాంతి తీసుకున్నాడు. తదుపరి మ్యాచ్‌లో వరంగల్ తరఫున సిరాజ్ బరిలో దిగనున్నాడు.



# 'మాట్లాడినా తప్పే, మౌనంగా ఉన్నా తప్పే'.. ట్రోలింగ్‌పై రజినీకాంత్ అసహనం!

తనపై జరుగుతున్న ట్రోలింగ్ గురించి అసహనం వ్యక్తం చేశాడు నటుడు సూపర్ స్టార్ రజనీకాంత్. తాజాగా చెన్నైలో జరిగిన 'ధర్మన్' సినిమా లాంచ్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, బహిరంగంగా మాట్లాడాలంటే ఇప్పుడు భయంగా ఉందని చెప్పారు. తాను మాట్లాడినా సమస్యే, మౌనంగా ఉన్నా సమస్యే అవుతోందని రజినీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. వేదికపైకి మాట్లాడమని పిలిస్తే భయంగా ఉందని, ఎందుకంటే తాను మాట్లాడితే అది తనకు కాకపోయినా మీకు సమస్య అవుతుందని ఆయన అన్నారు. ఒకవేళ మౌనంగా ఉంటే మౌనంగా ఎందుకు ఉన్నాడు అని ఎగతాళి చేస్తారని చెప్పారు. అదే మాట్లాడితే ఇప్పుడు ఎందుకు మాట్లాడాడు, అసలు మాట్లాడకుండా ఉండాల్సింది అని విమర్శిస్తారని తెలిపారు.వీశీజఅవం ఇక చాలా ఏళ్ల తర్వాత తనకు ఒక విషయం అర్థమైందని, మనల్ని ఇష్టపడని వాళ్లకు మనం ఏం చేసినా నచ్చదని, ఇష్టపడేవాళ్లు మనం ఏం చేసినా నచ్చుతుందని అనుకోవడం మూర్ఖత్వమని రజినీ అన్నారు. ప్రతి ఒక్కరూ మనల్ని మెచ్చుకుంటారని ఆశించడం సరికాదని, జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఇక సినిమాల విషయానికి వస్తే, రజినీకాంత్ 'ధర్మన్' చిత్ర షూటింగ్ గురువారం నుంచి ప్రారంభించబోతున్నారు. ఈ సినిమాను కమల్ హాసన్ నిర్మిస్తుండగా అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహించబోతున్నాడు.



# బోనీ కపూర్ ఇంట పెళ్లి సందడి.. జాన్వీ అక్క వెడ్డింగ్ వేడుకలు ప్రారంభం

బాలీవుడ్‌లో మరో స్టార్ వెడ్డింగ్‌కు రంగం సిద్ధమైంది. ప్రముఖ నిర్మాత బోనీ కపూర్ కుటుంబంలో పెళ్లి బాజాలు మోగుతున్నాయి. ఆయన పెద్ద కుమార్తె అన్షులా కపూర్ వివాహ వేడుకలు ముంబైలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తన లాంగ్‌టైమ్ బాయ్‌ఫ్రెండ్ రోహన్ థక్కర్‌తో అన్షులా త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టనుండగా, ప్రస్తుతం ప్రీ వెడ్డింగ్ వేడుకలు కుటుంబ సభ్యుల మధ్య సందడిగా సాగుతున్నాయి.గత ఏడాది న్యూయార్క్‌లో సన్నిహితుల సమక్షంలో నిశ్చితార్థం చేసుకున్న అన్షులా-రోహన్ జంట ఇప్పుడు జూలై 6న పెళ్లి పీటలెక్కబోతోంది. దీంతో కపూర్ కుటుంబంలో ఇప్పటికే పెళ్లి సందడి మొదలైంది. ఈ వివాహ వేడుకల తొలి కార్యక్రమంగా ముంబైలో సంప్రదాయబద్ధంగా 'మాతా కీ చౌకీ' పూజను నిర్వహించారు. వరుడు రోహన్ థక్కర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలో ఇరు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దిగిన ఫొటోలను అన్షులా సోషల్ మీడియాలో పంచుకుంటూ, "ప్రేమ, కుటుంబం, దేవుని ఆశీస్సులతో మా కొత్త ప్రయాణం ప్రారంభమవుతోంది" అంటూ భావోద్వేగ పోస్ట్ చేసింది.అన్షులా పెళ్లి వేడుకల్లో అన్నయ్య అర్జున్ కపూర్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. తల్లి మోనా శౌరీ కపూర్ మరణం తర్వాత అన్షులాకు అర్జున్ కపూరే అండగా నిలిచారు. చెల్లెలి బాధ్యతలను తన భుజాలపై వేసుకుని కుటుంబానికి పెద్దగా వ్యవహరించిన అర్జున్, ఇప్పుడు ఆమె పెళ్లి ఏర్పాట్లను కూడా దగ్గరుండి చూసుకుంటున్నారు. ఒకప్పుడు బోనీ కపూర్ రెండో భార్య శ్రీదేవి కుమార్తెలైన జాన్వీ కపూర్, ఖుషీ కపూర్‌లతో అర్జున్, అన్షులాల మధ్య పెద్దగా అనుబంధం లేదనే వార్తలు వినిపించేవి. అయితే శ్రీదేవి మరణం తర్వాత ఈ నలుగురు తోబుట్టువులు మరింత దగ్గరయ్యారు. ఇప్పుడు అన్షులా పెళ్లి వేడుకల్లో ఆ అనుబంధం స్పష్టంగా కనిపిస్తోంది.జాన్వీ కపూర్, ఖుషీ కపూర్‌లు పెళ్లి ఏర్పాట్లలో చురుకుగా పాల్గొంటూ అక్కకు అండగా నిలుస్తున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి సందడి చేస్తూ, డాన్సులు చేస్తూ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా మారారు. సోనమ్ కపూర్, రియా కపూర్‌లతో కలిసి ఒకే ఫ్రేమ్‌లో కనిపించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డిన్నర్ వేడుకకు సంజయ్ కపూర్, మహీప్ కపూర్‌తో పాటు కపూర్ కుటుంబ సభ్యులందరూ హాజరయ్యారు. బాలీవుడ్ నెక్స్ట్ జనరేషన్ సెలబ్రిటీలు కూడా ఈ వేడుకల్లో సందడి చేశారు.

# 'వారణాసి' షూట్‌కు బ్రేక్ ఇచ్చిన మహేష్ బాబు... జూలై నుంచి మళ్లీ సెట్స్‌లోకి!



సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. పాన్ వరల్డ్ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న మహేష్ బాబు తాజాగా చిన్న విరామం తీసుకుని కుటుంబ సభ్యులతో కలిసి వెకేషన్‌కు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. రీసెంట్‌గా హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మహేష్ బాబు తన భార్య నమ్రత, కుమారుడు గౌతమ్, కుమార్తె సితారలతో కలిసి కనిపించారు. ఎయిర్‌పోర్ట్‌లో కుటుంబంతో కలిసి కనిపించిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో 'వారణాసి' షూటింగ్‌కు మహేష్ బాబు తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చినట్లు స్పష్టమైంది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, మహేష్ బాబు జూలై 1, 2026 నుంచి మళ్లీ 'వారణాసి' షూటింగ్‌లో పాల్గొననున్నారని తెలుస్తోంది. వరుసగా నెలల తరబడి షూటింగ్‌లో పాల్గొన్న అనంతరం కుటుంబంతో కొంత సమయం గడపాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇక ఈ చిత్రంలో మహేష్ బాబు పాత్రల గురించి వస్తున్న వార్తలు అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ సినిమాలో ఆయన 'రుద్ర' పాత్రలో కనిపించడమే కాకుండా, శ్రీరాముడి పాత్రలో కూడా ద్విపాత్రాభినయం చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్లు, అడ్వెంచర్ సన్నివేశాలు సినిమా ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక ఈ చిత్రంలో 'మందాకిని' పాత్రలో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆమె పాత్ర కూడా కథలో కీలకంగా ఉండబోతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత కె.ఎల్. నారాయణ నిర్మిస్తుండగా, ఎస్ఎస్ కార్తికేయ కూడా నిర్మాణ బాధ్యతల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. సుమారు రూ.1300 కోట్లకు పైగా బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుంది. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి స్వరాలు సమకూరుస్తుండగా, కథను విజయేంద్ర ప్రసాద్ అందిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు దేవా కట్టా సంభాషణలు రాస్తున్నారు. రాజమౌళి విజన్‌కు అనుగుణంగా అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ముఖ్యంగా ఈ చిత్రాన్ని పూర్తిగా ఐమాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నట్లు సమాచారం.

# రూ.100 కోట్లతో రాపో23

### రామ్ పోతినేని పాన్ ఇండియా ప్లాన్, టాప్ టీమ్ ఫిక్స్!

యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా రాపో23 చిత్రం తెరకెక్కబోతున్నట్లు సమాచారం. రాపో సినిమాటిక్స్ బ్యానర్‌పై నిర్మాత కృష్ణ పోతినేని ఎక్కడా రాజీ పడకుండా ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో భారీగా నిర్మిస్తున్నారు. రామ్ ఇమేజ్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లేలా ఈ ప్రాజెక్ట్‌ను అత్యున్నత నిర్మాణ విలువలతో, భారీ స్కేల్‌లో ప్లాన్ చేశారు. ఇప్పటివరకు రామ్ కెరీర్‌లో చేయని విధంగా యాక్షన్, ఎమోషన్, గ్రాండియర్ కలబోసిన కథాంశంతో ఈ సినిమా రూపొందుతోంది. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రం కోసం ఏకంగా రూ.100 కోట్ల బడ్జెట్‌ను కేటాయించినట్లు తెలుస్తుంది. దీంతో టాలీవుడ్‌లోనే అత్యంత ఖరీదైన సినిమాల్లో ఒకటిగా రాపో23 నిలవనుంది. బడ్జెట్‌కే తగ్గట్టుగా ఈ సినిమా కోసం ఇండియన్ సినిమాలోని టాప్ టెక్నీషియన్స్‌ను రంగంలోకి దించబోతున్నారు. నేషనల్ అవార్డు గ్రహీత, స్టార్ సినిమాటోగ్రాఫర్ తిరు ఈ చిత్రానికి విజువల్స్ అందిస్తుండగా, హాలీవుడ్ రేంజ్ యాక్షన్‌కు కేరాఫ్ అడ్రస్ అయిన పీటర్ హెయిన్ హై వోల్టేజ్ ఫైట్ సీక్వెన్స్‌లను డిజైన్ చేస్తున్నారు. ఇప్పటికే పీటర్ హెయిన్ టీమ్‌తో భారీ యాక్షన్ బ్లాక్స్‌కు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలయ్యాయి. ఇక ప్రముఖ ప్రొడక్షన్ డిజైనర్ ఎ.ఎస్. ప్రకాష్ ఆధ్వర్యంలో హైదరాబాద్ శివార్లలో భారీ సెట్స్ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఒక సిటీ సెట్‌తో పాటు కీలకమైన యాక్షన్ ఎపిసోడ్స్ కోసం స్పెషల్ సెట్స్ వేస్తున్నారు. కళ్లు చెదిరే యాక్షన్ ఎపిసోడ్స్, రిచ్ ప్రొడక్షన్ డిజైన్, వరల్డ్ క్లాస్ టెక్నీషియన్స్ కలయికలో వస్తున్న రాపో23 రామ్ పోతినేని కెరీర్‌లో గేమ్ ఛేంజర్ అవుతుందని చిత్ర వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఈ చిత్రంలో నటించే ఇతర నటీనటులు, హీరోయిన్, మ్యూజిక్ డైరెక్టర్ వివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉండగా, త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది.



# 'ఛావా' దర్శకుడి కొత్త ప్రయోగం.. శ్రద్ధ కపూర్ 'ఈత' టీజర్ విడుదల!

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఈత' అధికారిక టీజర్ విడుదలైంది. 'ఛావా' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ ఈ బయోపిక్ డ్రామాకు దర్శకత్వం వహిస్తున్నారు. మహారాష్ట్రకు చెందిన ప్రముఖ జానపద, లావణి నృత్య కళాకారిణి విఠాబాయి నారాయణగాంకర్ జీవిత కథ ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రణదీప్ హుడా కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్‌లో శ్రద్ధా కపూర్ మునుపెన్నడూ చూడని పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. గర్భవతిగా ఉండి కూడా స్టేజ్ పై నృత్యం చేయడం, ప్రసవ వేదన అనుభవిస్తూనే కళ కోసం రంగస్థలంపైకి రావడం వంటి భావోద్వేగ సన్నివేశాలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి. 'మంచంపై పడి చనిపోతే నన్ను ఒక నిస్సహాయురాలిగా గుర్తుంచుకుంటారు. అదే నృత్యం చేస్తూ చనిపోతే ఒక చరిత్రగా నిలిచిపోతాను' అంటూ శ్రద్ధా కపూర్ చెప్పే డైలాగ్ రోమాలు నిక్కబొడుస్తున్నాయి. ఇక ఈ చిత్రం 2026 ఆగస్టు 28న థియేటర్లలో విడుదల కానుంది. టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com